PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 29 | విజయవాడ, మంగళవారం 29 ఆగస్టు 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 29 August 2023 | Rs

యాజమాన్యం వేధింపులతో మెడికల్ రెప్ మృతి

- ఆందోళనకు దిగిన కుటుంబసభ్యులు

లోపలి పేజీలో..

విశాఖలో పైలాన్ ఆవిష్కరణలో బిసిసిఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ తదితరులు

ఆంధ్రాలో ప్రతిభగల క్రికెటర్లు

- పదేళ్లలో ఎసిఎ దేశానికి రోల్‌మోడల్
- బిసిసిఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ

లోపలి పేజీలో..

ఎన్‌టిఆర్ స్మారక నాణెం విడుదల

ఎన్‌టిఆర్ రూ. 100 నాణేన్ని విడుదల చేస్తున్న రాష్ట్రపతి ముర్ము, పక్కన ఎన్‌టిఆర్ కుమారులు, కుమార్తెలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ స్మారకంగా ముద్రించిన వంద రూపాయల నాణేన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌టిఆర్ కుమార్తెలు లోకేశ్వరి, పురందేశ్వరి, భువనేశ్వరి, కుమారులు మోహన్ కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో కలిసి రాష్ట్రపతి స్మారక నాణేన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తన నటనతో సామాన్యుల బాధను కూడా వ్యక్తం చేశారని పేర్కొన్నారు. 'మనుషులంతా ఒక్కటే' అనే సినిమాతో సామాజిక న్యాయం, సమానత్వమనే సందేశాన్ని ఎన్‌టిఆర్ వినిపించారన్నారు. తెలుగు సినిమాలతో భారతీయ సినిమా, సంస్కృతిని సుసంపన్నం చేశారన్నారు. ప్రజాసేవకుడిగా, నాయకుడిగా ఎన్‌టిఆర్‌కు అంతేస్థాయిలో ఆదరణ ఉందని చెప్పారు. తన అసాధారణ వ్యక్తిత్వం, కృషితో దేశ రాజకీయాల్లో అద్వితీయమైన అధ్యాయాన్ని సృష్టించారని చెప్పారు. ఎన్‌టిఆర్ ప్రారంభించిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఎన్‌టిఆర్ స్మారక నాణెం తీసుకొచ్చినందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను రాష్ట్రపతి అభినందించారు. ఎన్‌టిఆర్ అద్వితీయమైన వ్యక్తిత్వం తెలుగు ప్రజల హృదయాల్లో ఎప్పుడూ ముద్రితమై ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపిలు రఘురామ కృష్ణరాజు, కనకమేడల రవీంద్ర కుమార్, గల్లా జయదేవ్, ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు హాజరయ్యారు. యువగళం పాదయాత్రలో ఉన్నందున లోకేష్, అలాగే ఇతర కారణాలతో ఆయన భార్య బ్రహ్మణి, సినీ నటులు జూనియర్ ఎన్‌టిఆర్, కళ్యాణ్ రామ్ తదితరులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పక్కపక్కనే కూర్చునే సుదీర్ఘంగా చర్చించుకోవడం ఆసక్తికరంగా మారింది. దేశ రాజకీయాలతో పాటు, ఎపి రాజకీయాలపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.

వెబ్‌సైట్‌లో ఎన్‌టిఆర్ స్మారక నాణెం

ఎన్‌టి రామారావు స్మారక నాణెం వెబ్‌సైట్‌లో లభిస్తుందని హైదరాబాద్ మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ విఎన్‌ఆర్ నాయుడు ప్రకటించారు. అలాగే హైదరాబాద్‌లోని మింట్ కార్యాలయంలో కూడా దొరుకుతుందన్నారు. ఎన్‌టిఆర్ స్మారక నాణెం 12 వేల కాయిన్స్ ఇప్పటి వరకు ముద్రణ వేశామని చెప్పారు. రూ.100 నాణాన్ని 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్‌తో తయారుచేసినట్లు వెల్లడించారు.

చదువుతోనే ఆత్మవిశ్వాసం

- విద్యాదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్
- రూ.680.44 కోట్లు నిధులు బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ
- పవర్‌లూమ్స్‌కు ఎలక్ట్రిసిటీ డ్యూటీ రద్దు చేస్తున్నట్లు ప్రకటన

విద్యాదీవెన సభలో మెగా చెక్‌ను లబ్ధిదారులకు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'చదువుకుంటే ఆత్మవిశ్వాసంతో బతకొచ్చు. పిల్లల జీవితాన్ని మార్చేది విద్య మాత్రమే. అందుకే ప్రతి కుటుంబానికీ, ప్రతి పిల్లవానికీ చదువు అందాలి. విద్య కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి తల్లిదండ్రులకు రాకుండా ఉండేందుకు పిల్లలకు అయ్యే ఫీజులను వంద శాతం రీయింబర్స్‌మెంట్ చేస్తూ తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విద్యా దీవెన పథకంలో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి 9,32,235 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ.680.44 కోట్లను 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో చిత్తూరు జిల్లా నగరిలో ఆయన బటన్ నొక్కి జమచేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ వంద శాతం పూర్తి ఫీజును ప్రతి మూడు నెలలకోసారి రీయింబర్స్‌మెంట్ చేస్తున్నామన్నారు. విద్యాదీవెన కింద గత నాలుగేళ్లలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 11,317 కోట్లు జమచేశామని తెలిపారు. కాలేజీ ఫీజు కాకుండా ఇతరత్రా ఏ ఫీజును విద్యా సంస్థలు అడిగినా 1902కు ఫోన్ చేయాలని సూచించారు. గత పాలనకు, ఈ నాలుగేళ్ల పాలనకు తేడా ఉందా? లేదా? అని సభాముఖంగా అక్కచెల్లెమ్మలను ప్రశ్నించారు. అధికారం కోసం ఆ మనిషి ఏ గడ్డి అయినా తినడానికి వెనుకాడడని, చివరికి ఎన్‌టి రామారావును వెన్నుపోటు పొడవడానికి ఏ మాత్రమూ వెనుకాడలేదని, సొంత కొడుకు మీద నమ్మకం లేక దత్తపుత్రుడిని ప్యాకేజీ ఇచ్చి అద్దెకు తెచ్చుకున్నాడని చంద్రబాబును ఉద్దేశించి విమర్శించారు. ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచి నిస్సిగ్గుగా ఆయన పేరు మీద వంద రూపాయల నాణెం విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారని దుయ్యబట్టారు. నగరిలో పవర్‌లూములు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. మంత్రి ఆర్‌కె.రోజా విజ్ఞప్తి మేరకు పవర్‌లూములకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.5.40 కోట్లతో నగరిలో వంద పడకల వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యశాల పునరుద్ధరణ పనులు, రూ.7.25 కోట్లతో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (యానాదులు), నందిమంగలం వద్ద ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) శాశ్వత భవన నిర్మాణానికి, రూ.1.89 కోట్లతో నగరి పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి సభా వేదిక నుంచి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని ప్రముఖ విద్యావేత్త కొఠారి చెప్పారని, జగనన్న అక్షరాలా ఆ మాటను నిజం చేస్తున్నారని అన్నారు. జగనన్నను చూసి చంద్రబాబు, పవన్ కుళ్లుకుంటున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీలో వారిద్దరికీ జెలసీకి మంచి చికిత్స ఇప్పించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి, మంత్రులు బొత్స సత్యనారాయణ, ఉషా శ్రీ చరణ్, డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మేరుగ నాగార్జున, రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్‌రెడ్డి, ఎన్.రెడ్డప్ప, జడ్‌పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'బీమా'లోకి రిలయన్స్

- బ్లాక్‌రాక్స్‌తో కలిసి మ్యూచువల్ ఫండ్స్
- బోర్డులోకి వారసులు

లోపలి పేజీలో..

ఢిల్లీకి దొంగ ఓట్ల పంచాయితీ

టిడిపి, వైసిపి పోటాపోటీ ఫిర్యాదులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో కలకలం రేపుతున్న దొంగఓట్ల పంచాయితీ ఢిల్లీకి చేరింది. దొంగ ఓట్లకు మీరు కారణమంటే, మీరు కారణమని ఆరోపించుకుంటున్న అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు ఆ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేశాయి. దొంగ ఓట్లు చేర్చుతూ, టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని టిడిపి ఫిర్యాదు చేయగా, చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడే దొంగ ఓట్లు నమోదు చేశారని వైసిపి ఫిర్యాదు చేసింది. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని బృందం తొలుత కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వివరాలతో ఉన్న 11 పేజీల వినతిపత్రాన్ని టిడిపి నేతలు సిఇసికి అందచేశారు. ఆ తరువాత కాసేపటికే వైసిపి ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో బృందం కూడా సిఇసిని కలిసి ఫిర్యాదు చేసింది.

టిడిపి ఓట్లు తొలగిస్తున్నారు : చంద్రబాబు

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్‌ను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడుతూ ఒక వ్యూహం ప్రకారం టిడిపి ఓట్లను తొలగిస్తున్నారని చెప్పారు. విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో 40 వేల ఓట్లు తొలగించారని, పర్చూరు నియోజకవర్గంలో పది వేల ఓట్లు అనుమతించారని తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 23 వేల ఓట్లు తొలగించారని, ఉవరకొండ నియోజకవర్గంలో ఆరు వేలు ఓట్లను తొలగించారని పేర్కొన్నారు. ఒక పార్టీ ఓట్లను తొలగించాలన్న ఆలోచన, ఇంతవరకు ఏ పార్టీకి రాలేదన్నారు. వైసిపి చాలా దారుణాలు చేసిందని, వాటన్నింటిని సాక్ష్యాధారాలతో ఈసికి సమర్పించామని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఆధార్ కార్డును ఓటర్ కార్డును అనుసంధానిస్తే తాను సంతోషిస్తానని చంద్రబాబు అన్నారు. తద్వారా పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని, నకిలీ ఓట్లను

మిగతా 2లో

వారిది దుష్ప్రచారం : వైసిపి నేతలు

దొంగ ఓట్ల ఏరివేతపై టిడిపి ఉద్దేశ్యపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తోందని వైసిపి నేత విజయసాయి రెడ్డి అన్నారు. ఎన్నికలసంఘం అధికారులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి హయాంలో దొంగ ఓట్ల నమోదు ఎలా చేశారో కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించినట్లు తెలిపారు. అన్ని అంశాలను విచారించి తగిన నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించారన్నారు. డూప్లికేట్ ఓట్లు, బోగస్ ఓట్లు, డెమోగ్రాఫికల్‌గా సిమిలర్‌గా ఉన్న ఓట్లు తీసేయాలని పేర్కొన్నారు. ఒక వ్యక్తి దగ్గర ఒకే ఓటు ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రకియలో తమ పార్టీ జోక్యం చేసుకోదని, నాలుగున్నరేళ్లలో ఏపిలో ఎక్కడా దొంగ ఓట్లు నమోదు జరగలేదని అన్నారు. ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం పూర్తయితే 63 నియోజకవర్గాల్లో తన దొంగ ఓట్లు డిలీట్ అవుతాయని భావించే చంద్రబాబు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 63 నియోజకవర్గాల్లో 20 చోట్ల 15,800 దొంగ ఓట్లు నమోదైనట్లు తేలిందని అన్నారు. అదే 40 నియోజకవర్గాల్లో

మిగతా 2లో

సిద్ధం కావాలి

మరో విద్యుత్ పోరాటానికి

- వామపక్ష పార్టీల పిలుపు
- విద్యుత్ పోరాట అమరవీరులకు రాష్ట్ర వ్యాప్తంగా ఘననివాళి

విజయవాడ లెనిన్ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న వామపక్ష నేతలు

ప్రజాశక్తి- యంత్రాంగం

విద్యుత్తు భారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. విద్యుత్ పోరాట అమరులకు అర్పించే అసలైన నివాళి అదేనని పేర్కొన్నారు. విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి సంస్మరణ కార్యక్రమాలు వామపక్షాల ఆధ్వర్యాన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయి. వారి ముగ్గురి చిత్రపటాలకూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యుత్ రంగంలో వినాశకర సంస్కరణలకు వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. విజయవాడలోని లెనిన్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం, బి.తులసీదాస్, సిపిఐ నాయకులు జి.కోటేశ్వరరావు, వీరభద్రరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పొలారి, రవిచంద్ర, లిబరేషన్ నాయకులు హరినాథ్, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచబ్యాంకు సంస్కరణల్లో భాగంగా పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో జరిగిన పోరాటంలో ముగ్గురు అమరులయ్యారని గుర్తు చేశారు. ఒకవైపు నిత్యావసరాల ధరలు పెరిగిపోతుంటే మోడీ, జగన్ ఇష్టారీతిన భారాలు పెంచుకుంటూ పోతున్నారన్నారు. పైగా, స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు రంగం సిద్ధం చేశారని తెలిపారు. తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో పట్టణ, విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి పన్నులు, ఛార్జీల భారాలు విపరీతంగా మోపిందన్నారు. రైల్వే రంగాన్ని ప్రయివేటు వారికి అమ్మారని, పోర్టులు, టెలికంను ప్రయివేటీకరిస్తున్నారని, విశాఖ స్టీలు ప్లాంటును అమ్మకానికి పెట్టారని తెలిపారు. వ్యవసాయ నల్లచట్టాల అమలుకు ప్రయత్నిస్తూ రైతులకు అన్ని విధాలా అన్యాయం చేస్తున్నారని వివరించారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టి భారాలు మోపడం, ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టడానికి ప్రభుత్వాలు సిద్ధపడడం సిగ్గుచేటని అన్నారు. గత సంవత్సరం ఛార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం మోపారని, అది చాలదన్నట్లు ఇప్పుడు స్లాబులు మార్చి, ప్రజల కళ్లుగప్పి

మిగతా 2లో

తరగతి గదుల్లో ఫోన్లు నిషేధం

- పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాలల్లోని తరగతి గదుల్లో సెల్ ఫోన్ల వాడకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు కూడా ఫోన్లను తరగతి గదిలోకి తీసుకెళ్లకూడదని పేర్కొంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్లను సైలెంట్‌లో ఉంచాలని, బయోమెట్రిక్ హాజరు వేసిన వెంటనే ఫోన్లను ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలరని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం బోధనా ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులు ఫోన్‌ను ఉపయోగించాలనుకుంటే ఫోన్ వినియోగ వివరాలు తప్పనిసరిగా పాఠ్యప్రణాళికలో వివరంగా రాసి, ప్రధానోపాధ్యాయులతో ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు తరగతి గదుల్లోకి ఎట్టి పరిస్థితిల్లోనూ ఫోన్లను తీసుకురాకూడదు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలతో చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని, దీనిని ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో హెచ్చరించారు.

స్టీల్‌ప్లాంట్‌లో అదానీకి వెయ్యి ఎకరాలు !

కేంద్ర ప్రభుత్వ కసరత్తు

యాజమాన్యంతో చర్చలు

ఎన్‌ఎండిసి కొనుగోలు చేస్తేనే ప్లాంట్‌కు మేలు : కార్మిక సంఘాలు



ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

స్టీల్‌ప్లాంటుకు చెందిన వెయ్యి ఎకరాల భూమిని అదానికి అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ దిశలో ఉన్నతస్థాయి నుండి స్టీల్‌ప్లాంటు యాజమాన్యానికి సంకేతాలు అందినట్లు సమాచారం. యాజమాన్యం కూడా ఈ మేరకు చర్యలు ప్రారంభించినట్లు చెబుతున్నారు. దీంతో ఈ విషయంలో స్టీల్‌ప్లాంట్‌లో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. వర్కింగ్ క్యాపిటల్ లేక ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో పడిన స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా ప్లాంటు భూములను అదానికి అప్పోగించడానికి ఒత్తిడి తీసుకువస్తుండటంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ ప్రయత్నాలపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. కేంద్రంలోని మోడీ సర్కారు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు శతవిధాలా చేస్తోన్న ప్రయత్నాలను 928 రోజులుగా విశాఖ కార్మికవర్గం పోరాటాలతో తిప్పికొడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్లాంట్‌లోని మూడు ఫర్నేస్‌లలో ఒకదాన్ని పూర్తిగా నిలిపేసి ఉత్పత్తిని దెబ్బతీసింది. మరోవైపు ఉక్కు కర్మాగారానికి రావాల్సిన కోకింగ్ కోల్, రా మెటీరియల్‌ను అన్‌లోడింగ్ చేయనీయకుండా గంగవరం పోర్టు యజమాని అదానీ ద్వారా కుట్ర చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూదొందే..

గంగవరం పోర్టు గెస్ట్ హౌస్ వద్ద ఈ వెయ్యి ఎకరాల భూమిని అదానీ కోరుతున్నట్లు సమాచారం. దీని విలువ సుమారు రూ.15 వేల కోట్లు ఉండగా, అదానీకి రూ.100 కోట్లకు ఇచ్చే ప్రణాళిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నడుస్తున్నట్లు తెలుస్తోంది. గతంలోనే 1,400 ఎకరాలను స్టీల్‌ప్లాంట్ నుంచి అదానీ తీసుకున్నారు. ఈ మూల్యం ఇప్పటికీ విశాఖ కార్మికవర్గం చెల్లిస్తూనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే గంగవరం పోర్టులో తన 10.6 శాతం వాటాను వదిలేసి అదానీకి వంద శాతం పోర్టు దక్కేలా చేసింది. అదానీ పోర్టు కార్మిక చట్టాలన్నింటినీ తుంగలో తొక్కి కనీస వేతనాలను సైతం అమలు చేయకపోవడంతో నెలన్నర రోజులుగా పోర్టు నిర్వాసితులు, కార్మిక కుటుంబాలు ఆందోళనలు చేపడుతున్నాయి. మరోవైపు పోర్టుకు కార్గో హేండ్లింగ్ ఛార్జీలు బకాయి ఉందన్న కారణంతో స్టీల్‌ప్లాంట్‌కు అదానీ గంగవరం పోర్టు నుండి ముడిసరుకును నిలిపివేసిన సంగతి తెలిసిందే. అయినా తాజాగా వెయ్యి ఎకరాల భూమిని అదానికి అప్పచెప్పడానికి లోపాయికారీగా చర్చలు జరుగుతుండటం కార్మికులను కలవరపెడుతోంది.

ప్లాంట్‌లో భూములపై కదలికలు ఇలా..

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 1,160 ఎకరాల లీజు కోసం ఇటీవల ఎన్‌ఎండిసి ఉన్నతాధికారుల బృందం ప్లాంట్‌లో పర్యటించింది. దాదాపు ఈ వెంచర్ క్లియర్ అయ్యే దిశలో ఉంది. ఎన్‌ఎండిసి ఈ భూములను తీసుకుంటే రూ.1,500 కోట్ల మేర ప్లాంట్‌కు వర్కింగ్ కేపిటల్ లభించే అవకాశాలు ఉన్నాయి. కార్మిక సంఘాలు కూడా దీన్ని మంచి పరిణామంగానే భావిస్తున్నాయి. ఎన్‌ఎండిసి-ఆర్‌ఐఎన్‌ఎల్‌తో ఈ చర్చలు సఫలీకృతం కావాలని కార్మికవర్గం కోరుకుంటోంది. స్టీల్‌ప్లాంట్‌లో దీనికి సంబంధించిన స్థల పరిశీలన కూడా దాదాపు పూర్తయింది. ఎన్‌ఎండిసి ప్రభుత్వ రంగ సంస్థ అయినందున కార్మికవర్గం ఈ తాజా వ్యవహారాన్ని స్వాగతిస్తోంది. అదానీకి వెయ్యి ఎకరాలు ఇస్తే సహించేదిలేదని హెచ్చరిస్తోంది. తాజాగా జరుగుతున్న ప్రచారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్టీల్ ప్లాంట్ యాజమాన్యం వివరణ ఇవ్వాలని కార్మికవర్గం డిమాండ్ చేస్తోంది.

లండన్ వెళ్లేందుకు అనుమతివ్వండి

- సిబిఐ కోర్టులో సిఎం జగన్ పిటిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

లండన్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. తన కుమార్తె లండన్‌లో విద్యనభ్యసిస్తున్నందున అక్కడకు వెళ్లేందుకు అనుమతివ్వాలని కోర్టును జగన్ అభ్యర్థించారు. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని పిటిషన్‌లో కోరారు. జగన్ పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేసేందుకు సమయమివ్వాలని న్యాయస్థానాన్ని సిబిఐ కోరింది. తదుపరి విచారణను సిబిఐ కోర్టు ఈ నెల 30కు వాయిదా వేసింది. కాగా, విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి కూడా సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. యూనివర్సిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యుకె, యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ పర్యటనకు అనుమతివ్వాలని కోరారు. కౌంటర్ దాఖలు చేసేందుకు సిబిఐ సమయాన్ని కోరింది. తదుపరి విచారణను ఈ నెల 30కు కోర్టు వాయిదా వేసింది.

గ్రూప్-1, 2 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1, 2 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అందిన ప్రతిపాదనకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి సోమవారం జిఓ 98ను విడుదల చేశారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంటు ద్వారా వీటిని భర్తీచేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి)కు అనుమతిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. 89 గ్రూప్-1, 508 గ్రూప్-2 పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఎపిపిఎస్‌సిని ఆదేశించారు. గ్రూప్-1 కింద రిజిస్ట్రర్ కో-ఆపరేటివ్ సొసైటీస్‌లోని 5 డిప్యూటీ రిజిస్ట్రర్ పోస్టులు, బిసి సంక్షేమశాఖలోని జిల్లా సంక్షేమ అధికారి పోస్టు, 4 జిల్లా ఉపాధి అధికారి పోస్టులు, ఆర్థిక శాఖలో 2 అసిస్టెంటు ఆడిట్ ఆఫీసర్ పోస్టులు, 6 అసిస్టెంట్ ట్రెజరీ అధికారి, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి పోస్టులు, హోంశాఖలో 25 కేటగిరి-2 డిప్యూటీ సూపరింటెండ్ పోలీస్ పోస్టులు, డిప్యూటీ సూపరింటెండ్ జైల్స్ (పురుష) పోస్టు, జిల్లా అగ్నిమాపక అధికారి పోస్టు, మున్సిపల్‌శాఖలోని గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్ పోస్టు, రెవెన్యూలోని సిసిఎల్‌ఎలో 12 డిప్యూటీ కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌లలో 3 జిల్లా రిజిస్ట్రర్ పోస్టులు, సేల్స్ ట్యాక్స్‌లోని 18 అసిస్టెంట్ కమిషనర్ (ఎస్‌టి) పోస్టులు, ఎక్సైజ్‌శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ పోస్టు, సాంఘిక సంక్షేమశాఖలో 3 జిల్లా సంక్షేమ అధికారి పోస్టులు, రవాణాశాఖలో 6 ప్రాంతీయ రవాణ అధికారుల పోస్టుల భర్తీకి అనుమతిచ్చింది. గ్రూప్-2 కింద సచివాలయ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులు ఆర్థికశాఖలో 23, సాధారణ పరిపాలనల శాఖలో 16, న్యాయశాఖలో 12, అసెంబ్లీలో 10 చొప్పున భర్తీకి అనుమతిచ్చింది. మున్సిపల్ శాఖలో 4 గ్రేడ్-3 మున్సిపల్ కమిషనర్ పోస్టులు, రెవెన్యూ శాఖ సిసిఎల్‌ఎలో 11 గ్రేడ్-2 డిప్యూటీ తహశీల్దార్ పోస్టులు, రిజిస్ట్రేషన్ శాఖలో 16 గ్రేడ్-2 సబ్ రిజిస్ట్రార్ పోస్టులు, ఎక్సైజ్‌శాఖలో 15 సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు, కార్మికశాఖలో 18 అసిస్టెంట్ కార్మిక అధికారి పోస్టుల భర్తీకి అనుమతిచ్చింది.

స్పెషలిస్ట్ డాక్టర్లకు ప్రత్యేక అలవెన్స్ రూ.15 వేలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు (డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్)లో పనిచేస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్లకు ప్రత్యేక అలవెన్స్ కింద రూ.15 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిఓ ఆర్‌టి నెంబరు 652ను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ జిఓ పట్ల ఎపిజిఇఎఫ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ రోహిత్ కామటి, ఎపివివిపి డాక్టర్స్ జెఎసి సెక్రటరీ వి జయప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు.

సర్వే శిక్షణ నిబంధనలను తొలగించాలి

- విఆర్ఒల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ రెవెన్యూ అధికారులకు సర్వే శిక్షణ తప్పనిసరనే నిబంధనలను ప్రభుత్వం తొలగించాలని ప్రభుత్వాన్ని విఆర్ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, కార్యదర్శి ఎం అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రేడ్-2 విఆర్ఒల ప్రొబేషన్ విషయంలో జరుగుతున్న అన్యాయంపై త్వరలో విజయవాడలో జరగనున్న రాష్ట్ర కమిటీలో ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.

విద్యారంగాన్ని నాశనం చేసిన సిఎం

- టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తప్పుడు నిర్ణయాలు, అసంబద్ధ విధానాలతో విద్యారంగాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు విమర్శించారు. ప్రచార ఆర్భాటం, దుష్ప్రచారం తప్ప నాలుగేళ్లలో విద్యారంగం బలోపేతానికి చేసింది శూన్యమని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిఓ 77తో పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఎగ్గొట్టారని, జాతీయ విద్యావిధానం పేరుతో ఏడు లక్షల మందిని ప్రాథమిక విద్యకు దూరం చేశారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటుకు 1.43 శాతం బడ్జెట్‌లో నిధులు కేటాయించి 16 లక్షల మంది విద్యార్థులకు అందించిందని వివరించారు. వైసిపి ప్రభుత్వం 0.93 శాతం నిధులు కేటాయించి కేవలం 9.8 లక్షల మందికే ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తోందని అన్నారు. తాము ఒకేసారి విద్యాసంస్థలకు నిధులు చెల్లిస్తే, ఇప్పుడు మాత్రం నాలుగు సార్లు అని చెప్పి సక్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. 2019-20 విద్యా సంవత్సరం రీయింబర్స్‌మెంటు చెల్లింపు వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2020-21లో ఒక వాయిదా ఎగ్గొట్టారని అన్నారు.

రేపటి నుంచి పాలిసెట్ తుది దశ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలిసెట్-2023 తుది దశ అడ్మిషన్ల కౌన్సెలింగ్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ కమిషనరు సిహెచ్ నాగరాణి సోమవారం విడుదల చేశారు. ఈ నెల 30 నుంచి సెప్టెంబరు ఒకటి వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజులు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ తేదీల్లోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. 30 నుంచి సెప్టెంబరు రెండు వరకు ఆప్షన్ల ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. 4న సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. విద్యార్థులు 4 నుంచి 7వ తేదీలోపు సీట్లు పొందిన కళాశాలల్లో చేరాలని తెలిపారు.

ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిన కేంద్రం : లక్ష్మీపార్వతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రపతి భవన్‌లో ఎన్‌టిఆర్ స్మారక నాణెం ఆవిష్కరణ కార్యక్రమానికి భార్యను అయిన తనకు ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానం ఇవ్వకుండా ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచిన వారికి కేంద్రం ఆహ్వానాలు పంపడం సరైంది కాదని తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ తన భర్త అనే విషయం అందరికీ తెలుసన్నారు. తనను ఆహ్వానించాలని రాష్ట్రపతికి, ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రికి లేఖ కూడా రాశానని తెలిపారు. చంద్రబాబు, పురందేశ్వరి తనకు ఆహ్వానం అందకుండా కుట్ర పన్నారన్నారు. వారిని రాజకీయంగా ఎదుర్కొంటానని చెప్పారు. పురందేశ్వరి బిజెపి అధ్యక్షులుగా వుంటూ చంద్రబాబుకు ఏజెంటుగా పనిచేస్తున్నారని ఆరోపించారు.

ఎక్సైజ్‌శాఖ ఉద్యోగుల పిల్‌పై విచారణ

ప్రజాశక్తి-అమరావతి

తమను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)కు బదిలీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎక్సైజ్‌శాఖ ఉద్యోగులు దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. తాము ఎక్సైజ్ (రెవెన్యూ)శాఖ ద్వారా నియమితులయ్యామని, ఒక శాఖ ఉద్యోగులను మరో శాఖకు మార్పు చేయడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని పిటిషనర్లు కోరారు. జిఎడి ముఖ్య కార్యదర్శి గత జులైలో ఇచ్చిన జిఓలు 679, 684ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ వి సుజాత విచారణ జరిపారు. ఎక్సైజ్‌శాఖలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలన్న పిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది.

పూర్ణపాడు వంతెన కోసం పోరాటం

- సాధన కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయింపు

సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిఐటియు నాయకులు వి.ఇందిరను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కొమరాడ(పార్వతీపురం మన్యం జిల్లా)

దశాబ్ద కాలంగా గిరిజనులు ఎదురుచూస్తున్న పూర్ణపాడు-లాబేసు వంతెన పూర్తయ్యేవరకూ దశలవారీగా పోరాటం చేస్తామని వంతెన సాధన కమిటీ సభ్యులు తేల్చిచెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని కోమట్లపేట వంతెన సాధన కమిటీ ఆధ్వర్యంలో 11 రోజులుగా రిలే దీక్షలు చేపట్టారు. సోమవారం కొమరాడ తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం వంతెన సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఉన్న అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. ఈ నిరసనకు టిడిపి, సిపిఎం, జనసేనతోపాటు పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పూర్ణపాడు-లాబేసు వంతెన ఎన్నికల హామీగానే ఉండిపోతోంది తప్ప పూర్తి చేసేందుకు ఏ ప్రభుత్వమూ చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. కోట్ల రూపాయలు బహిరంగ సభలకు ఖర్చు పెడుతున్న వైసిపి ప్రభుత్వం.. కేవలం రూ.ఏడు కోట్లు వంతెన కోసం కేటాయించలేదా? అని ప్రశ్నించారు. వంతెన పూర్తి కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిరసన చేస్తున్న వారిలో పది మంది నాయకులను, సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, వంతెన సాధన కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి, పి అప్పలస్వామి, టిడిపి మండల అధ్యక్షులు ఉదయ్‌శేఖర్ పాత్రుడు, ప్రజా సంఘాల నాయకులు బుడితి అప్పలనాయుడు, సంగం, కోరాడ ఈశ్వరరావు, వి ఇందిర, కోలక అవినాష్ ఉన్నారు. నిరసనకు మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి, జనసేన మండల అధ్యక్షులు శ్రీకర్ మద్దతు తెలిపారు.

తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో సంస్కరణలపై నివేదికలు

- అధికారులను ఆదేశించిన సిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక నివేదికలు తయారుచేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. త్వరలో జరగనున్న మూడో జాతీయ ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సోమవారం సచివాలయంలో అధికారులతో సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యారోగ్యశాఖకు సంబంధించి వెల్నెస్ కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, ఆరోగ్యశాఖలో జీరో వేకెన్సీ విధానం, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ వంటి పలు అంశాలను రానున్న సిఎస్‌ల సమావేశంలో చర్చించేందుకు వీలుగా నివేదికలు తయారుచేయాలని వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబుకు సూచించారు. విద్యుత్‌శాఖకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల కాలంలో చేపట్టిన సంస్కరణలపైన, ముఖ్యంగా డిజిటల్ పేమెంట్ విధానం, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేకంగా నివేదికలు తయారుచేయాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. తాగునీరు, విద్యపరంగా చేపట్టిన సంస్కరణలపై తగిన నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కమిషనరు జె నివాస్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్, ఎపి జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు, సౌరవ్‌గౌర్ పాల్గొన్నారు.

పెండింగ్ క్లియరెన్సులపై చర్యలు

రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులకు సంబంధించి అటవీ భూములకు చెందిన పెండింగ్ క్లియరెన్సులపై సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. మేజర్ ప్రాజెక్టుల నిర్వహణ, పెండింగ్ క్లియరెన్సులపై రాష్ట్రస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ జాతీయ రహదారులు, రైల్వే, విద్యుత్ తదితర ప్రధానమైన ప్రాజెక్టుల నిర్వహణ, పూర్తి చేసేందుకు అవసరమైన క్లియరెన్సులను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ జి సాయి ప్రసాద్, పిసిసిఎఫ్ వై మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న జగన్ సర్కారు

గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీఓ నంబరు 107,108లను తీసుకొచ్చి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తోందని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఆయా జీఓలు ఉన్నాయన్నారు. జీఓల రద్దు కోరుతూ సిఎంకు సోమవారం గిడుగు బహిరంగ లేఖ రాశారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాటాడుతూ ఈ విషయం తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 20004 నుంచి 2014 వరకు సోనియా, మన్మోహన్‌ల నేతృత్వంలోని ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బిసిలకు 25శాతం ఎస్‌సిలకు 16శాతం, ఎస్‌టిలకు 6శాతం, మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లతో ఎంబిబిఎస్ సీట్లను భర్తీ చేయాల్సి ఉండగా, 107, 108 జీఓలతో రిజర్వే షన్ కేటగిరి విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. కొత్తజీఓల రద్దు కోరుతూ విద్యార్థుల తల్లి దండ్రులు కోర్టులో కేసులు వేసేందుకు సిద్ధమయ్యారని, కాంగ్రెస్ పార్టీ కూడా కేసులో ఇంప్లీడ్ అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, డాక్టర్ సెల్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఎఐసిసి సభ్యులు క ఒలనుకొండ శివాజీ, మీసాల రాజేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి నేతలకు ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి

అన్నమయ్య జిల్లా అంగళ్లులో జరిగిన ఘటనల నేపథ్యంలో ముదివేడు పోలీసులు నమోదు చేసిన కేసుల్లో టిడిపి నేతలకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పీలేరు ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, పులివర్తి నానికి ముందస్తు బెయిల్ ఇచ్చింది. 'పది రోజుల్లో ముదివేడు పిఎస్‌లో లొంగిపోయి స్టేషన్ బెయిల్ పొందాలి. రూ.లక్ష వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలి. బెయిల్ వచ్చాక ఆ జిల్లాలో నాలుగు వారాలపాటు ఉండకూడదు. ప్రతి ఆదివారం కర్నూలు 3వ పిఎస్‌లో హాజరుకావాలి' అని జస్టిస్ సురేష్‌రెడ్డి షరతులు విధించారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా అంగళ్లులో జరిగిన గొడవల నేపథ్యంలో తమపై నమోదు చేసిన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న వారి పిటిషన్లపై తీర్పు వెలువడింది. పుంగనూరు పోలీసులు నమోదు చేసిన కేసులో పుంగనూరు టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డిపై పోలీసులు పెట్టిన ఏడు కేసుల్లో నాలుగింటిలో ముందస్తు బెయిల్ లభించింది. మిగిలిన మూడు కేసుల్ని కొట్టేసింది.

ఐఎఎస్‌లలో రమేష్ వ్యాఖ్యల దుమారం

తనకు సంబంధమేమిటన్న రజత్ భార్గవ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పివి రమేష్ చేసిన వ్యాఖ్యలు ఐఎఎస్ అధికారుల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఒక టివి ఛానల్ ఇంటర్వ్యూలో అప్పట్లో కేంద్రంలో ఉన్న రాష్ట్ర కాడర్ ఐఎఎస్ ఒకరు హోదాపై సమావేశాలకు వచ్చి ఉంటే అప్పట్లోనే ప్రత్యేక హోదా వచ్చి ఉండేదంటూ ఆయన చెప్పారు. ఆయన ఇప్పుడు రాష్ట్రంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారని తెలిపారు. దీంతో ప్రస్తుతం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న రజత్ భార్గవనే ఆ అధికారి అన్న ప్రచారం జోరుగో సాగుతోంది. ఈ నేపథ్యంలో ఐఎఎస్ అధికారుల్లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. అయితే తన పేరుపై జరుగుతున్న చర్చను రజత్ భార్గవ ఖండించారు. అప్పుడు తాను జాయింట్ సెక్రటరీని మాత్రమేనని తనకన్నా పై అధికారులు ఉంటారని చెప్పారు. తాను బడ్జెట్ విభాగంలో ఉన్నానని, హోదా అంశం చూసేది వ్యయ విభాగమని తెలిపారు.

రమేష్ చేసిన వ్యాఖ్యలపై ఇతర ఐఎఎస్ అధికారుల్లో కూడా స్పందిస్తున్నారు. రాజకీయంగా తీసుకోవాల్సిన నిర్ణయాన్ని జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారి గైర్హాజరు కారణంగా ఆగిందని చెప్పడం సబబు కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమో, ఆ తరువాత వచ్చిన బిజెపి ప్రభుత్వమో హోదాను ఇవ్వాల్సిఉందని అది జరగలేదని, రాష్ట్రంలోని అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సి ఉండగా దానికి భిన్నంగా సాగిలపడుతున్న విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు.

ఎలా ఆపగలరన్న ప్రశ్న ఎక్కువ మంది

ఒక జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారికి ఎలా సాధ్యమంటూ ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు. వాస్తవంగా విభజన తరువాత 15 నెలలపాటు రజత్ భార్గవ ఆర్థికశాఖలో పనిచేయడంతోనే ఆయన ప్రధానకేంద్రంగానే ఈ చర్చ జరుగుతుండడం విశేషం.

జాయింట్ సెక్రటరీ మాత్రమే

కాగా, రజత్ భార్గవ ప్రజాశక్తితో మాట్లాడుతూ అది కాకుండా 2017 నుంచి ఈ అంశం కీలక చర్చకు దారితీసిందని, అప్పుడు తాను లేనని వ్యాఖ్యానించారు. ఒకవేళ తాను చెప్పినా హోదా వచ్చేస్తుందా అని ప్రశ్నించారు. అది ప్రధానమంత్రి, ప్లానింగ్ కమిషన్ చూసుకోవాల్సిన అంశమని వ్యాఖ్యానించారు. ఆ తరువాత జలవనరుల శాఖకు వెళ్లానని గుర్తు చేశారు. నాకు సంబంధం లేని అంశంపై ప్రచారం సరికాదని వ్యాఖ్యానించారు. అప్పట్లో రాజేంద్రకుమార్ ఉండేవారని, ఆయనపై మాట్లాడగలరా అని ప్రశ్నించారు.

యాజమాన్యం వేధింపులతో మెడికల్ రిప్ మృతి

- ఆందోళనకు దిగిన కుటుంబసభ్యులు

అజయ్‌కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)

ఐపిసిఎ ఫార్మా కంపెనీ యాజమాన్యం ఒత్తిడి, వేధింపులు తాళలేక మెడికల్ రిప్రజెంటేటివ్ కెల్లా అజయ్ కుమార్ (34) మృతిచెందారు. తలలో నరాలు చిట్లి ఆదివారం రాత్రి ఆయన తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి కుటుంబసభ్యులు తరలించారు. బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. న్యూ రాజరాజేశ్వరి పేట అమరావతి కాలనీ మూడో లైన్‌లో అజయ్ కుమార్ నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, ఆరేళ్ల కుమార్తె, తండ్రి ఉన్నారు. కుటుంబ సభ్యులు, తోటి మెడికల్ రిప్రజెంటేటివ్స్ కథనం ప్రకారం...అజయ్‌కుమార్ తొమ్మిదేళ్ల నుండి ఐపిసిఎ (ఇప్కా) కంపెనీలో మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నారు. అయితే ఇటీవల వేరే కంపెనీ నుండి ఐపిసిఎకు జోనల్ మేనేజర్ (ఐదు రాష్ట్రాలకు)గా పాండ్యా వచ్చారు.

ఈనెల 23, 24వ అజయ్‌కుమార్‌తోపాటు ఫీల్డ్‌కు వెళ్లిన పాండ్యా...'నీవు ఈ ఫీల్డ్‌కు పనికిరావు, ఎందుకు ఇక్కడ పనిచేస్తున్నావు, కంపెనీకి భారంగా మారావు, ఉద్యోగానికి రాజీనామా చెయ్" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో ఉద్యోగం పోతుందేమోనని అభద్రతా భావంతో అజయ్‌కుమార్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి తలనొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలించారు. తలలో నరాలు చిట్లి రక్తం కారిపోవడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు ధృవీకరించారు.

మృతదేహం వద్ద నిరసన

యాజమాన్యం, కంపెనీ జోనల్ మేనేజర్ పాండ్యా వేధింపుల వల్లే అజయ్ కుమార్ మరణించాడంటూ ఆయన మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (సిఐటియు) నేతలు నిరసన తెలిపారు. అక్కడికి వచ్చిన ఆర్ఎంఒను ఘెరావ్ చేశారు. అనంతరం మెడికల్ రిప్స్, కుటుంబ సభ్యులు న్యూ రాజరాజేశ్వరి పేటలోని అజయ్‌కుమార్ స్వగృహం నుండి అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, జోనల్ మేనేజర్ పాండ్యాను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యువి.కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు

ఏలూరులో మహిళ దారుణ హత్య

అనంతరం నిందితుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరులో ఓ మహిళ దారుణహత్యకు గురయ్యారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏలూరు శనివారపుపేటకు చెందిన లారీ డ్రైవర్ వసంతకుమార్‌కు, సుజాత(29)కు ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు మగ పిల్లలున్నారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం ఏలూరు దక్షిణపువీధికి చెందిన పెయింటర్ దిమ్మిట సత్యనారాయణ(35)తో సుజాతకు పరిచయం ఏర్పడింది. ఇది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్త లారీడ్రైవర్ కావడంతో తరచూ సుదూర ప్రాంతాలకు వెళ్తుండేవాడు. గతకొంతకాలంగా సత్యనారాయణతో సుజాత మాట్లాడటం ఆపేసింది. దీంతో ఆమె తనను సరిగా పట్టించుకోవటం లేదని, చులకనగా చూస్తోందనే కారణంతో సత్యనారాయణ కక్ష పెంచుకున్నాడు. మనమిద్దరం విడిపోదామని, దీని గురించి ఒక్కసారి మాట్లాడుకుందామని చెప్పి ఆమెను ఆదివారం రాత్రి సత్యనారాయణ తన ఇంటికి తీసుకెళ్లాడు. తెల్లవారుజామున ఆమెను అతి కిరాతకంగా కత్తితో పొడిచి, పీకకోసి హతమార్చాడు. అనంతరం సత్యనారాయణ నూజివీడు రైల్వే బ్రిడ్జి వద్ద రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 'సుజాత తనను చులకనగా చూడడం, సరిగ్గా పట్టించుకోకపోవటంతో హత్య చేసి, తానూ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు' సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నాడు. ఏలూరు వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రైతుల సమస్యలపై చట్టసభల్లో ప్రభుత్వాలు గొంతు విప్పాలి

- సిపిఐ బస్సుయాత్ర, రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

చట్టసభల్లో రైతుల గురించి ప్రభుత్వాలు చర్చించిననాడే అన్నదాతల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, అందుకోసం రైతాంగం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. 'దేశాన్ని రక్షించడం, రాష్ట్రాన్ని కాపాడండి' అనే నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర సోమవారం ఒంగోలుకు చేరింది. ఈ నేపథ్యంలో మల్లయ్యలింగం భవనంలో రైతాంగ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ప్రభుత్వాలు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి ఉంటే వ్యవసాయ రంగానికి నేడీ దుస్థితి వచ్చేది కాదన్నారు. 2024 నాటికి దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం.. కనీసం రైతుల ఆత్మహత్యలు నివారించడంలోనూ విఫలమైందని ధ్వజమెత్తారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో గత తొమ్మిదేళ్లలో నాలుగు లక్షల మంది రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. అయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 27న దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులను దిగ్బంధం చేసి కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను సాధించేందుకు దేశంలోని 500లకు పైగా ఉన్న రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచానికి మరో స్ఫూర్తిదాయకమైన ఉద్యమం నిర్వహించడం జరుగుతోందని, ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో తెలుగురైతు జిల్లా నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఎస్ కోటిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మేధావుల ఫోరం అధ్యక్షులు నేతి మహేశ్వరరావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, కిసాన్ కాంగ్రెసు జిల్లా అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య పాల్గొన్నారు.

దీక్షా శిబిరం వద్ద ఉక్కు పోరాటానికి మద్దతు తెలుపుతూ నినాదాలు చేస్తున్న పెన్షనర్లు

'ఉక్కు' పోరాటానికి పెన్షనర్ల మద్దతు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్ ప్లాంట్ కార్మికుల పోరాటానికి ఆలిండియా ఇపిఎస్ - 95 పెన్షనర్ల కమిటీ నాయకులు మద్దతు తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలి వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 928వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఎస్ అండ్ ఎఫ్, ఇఎండి, ఇఆర్ఎస్, సేఫ్టీ, టెక్, సెల్, ఆగ్రో విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎవిఎన్ఎం అప్పారావు, థామస్ కొరియాకూస్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం దారుణమన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు గంగాధర్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ వంటి భారీ పరిశ్రమల వల్లే దేశాభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తున్నా మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు, విశ్రాంత ఉద్యోగులు వైఎస్ ఖాదర్, పాలవలస కృష్ణ, ఉరుకూటి అచ్చిలనాయిడు, బి అప్పలరాజు, గంగారావు, కాశిబాబు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు పోస్టులకు

5, 7, 10 తేదీల్లో వాక్ఇన్ రిక్రూట్‌మెంటు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు పోస్టుల భర్తీకి సెప్టెంబరు 5, 7, 10 తేదీల్లో వాక్ ఇన్ రిక్రూట్‌మెంటు నిర్వహించనున్నట్లు ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంటు బోర్డు మెంబరు సెక్రటరీ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (ఎపివివిపి) ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న సిఎఎస్ స్పెషలిస్టు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. భర్తీ చేసే పోస్టులన్నీ రెగ్యులర్ (పరిమిత/జనరల్ రిక్రూట్‌మెంట్) కాంట్రాక్టు పద్ధతిలో నియామకాలు ఉంటాయని పేర్కొన్నారు. పోస్టులకు సంబంధించిన అర్హత, నిర్ణీత మార్గదర్శకాల కోసం https//hmfw.ap.gov.in వెబ్‌సైట్‌ను చూడాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుల్ని వాకిన్ రిక్రూట్‌మెంటు తేదీల్లో సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాకిన్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు సంబంధించి 15 నెలలుగా పెండింగులో వున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ కోరింది. ఈ మేరకు సోమవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు సంబంధించి సస్పెండ్, రిమూవల్ కేసుల్లో అప్పీల్‌కు అవకాశం లేకుండా వుందని, తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల క్రమశిక్షణ చర్యలపై ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు విడుదల చేసేలా ఆర్‌టిసి యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. కాండాక్, సిసిఎలకు సంబంధించిన నిబంధనలు విడుదలైనా అధికారులు పట్టించుకోకుండా ఉద్యోగులను వేధిస్తున్నారని అన్నారు. కొంత మంది ఉద్యోగులు అప్పీల్‌కు పోకుండానే మానసిక ఒత్తిళ్లతో అనారోగ్యానికి గురై మృతిచెందుతున్నారని వివరించారు. ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఆర్‌టిసి యజమాన్యం ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు.

2న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబరు 2న మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అదేరోజు భవన నిర్మాణ కార్మికులతో సహపంక్తి భోజనాలు, రెల్లి కాలనీలు సందర్శన, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సందర్శన, విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించడం, వికలాంగులకు సహాయం చేసే కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

విశాఖలో విద్యుత్ అమరవీరుల స్తూపం వద్ద నివాళ్లర్పిస్తున్న మధు, తదితరులు

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సర్దుబాటు ఛార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా ఆరు వేల కోట్ల రూపాయలు భారం వేశారని వివరించారు. గతంలో రూ.1000 కోట్ల భారం మోపినందుకే ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చేశారనే విషయాన్ని పాలకులు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. తాము అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని టిడిపి నాయకులు చెప్పడం సంతోషమేనని, అదే సమయంలో మోడీ అమలు చేస్తోన్న సంస్కరణలు బలపరచడం శోచనీయమని అన్నారు. విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యాన నిర్వహించిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో సిపిఎం మాజీ ఎంపి పి.మధు మాట్లాడుతూ విద్యుత్తు భారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కేంద్ర బిజెపితో జతకట్టి అడ్డగోలుగా విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతోందన్నారు. విశాఖలోని విద్యుత్ అమరవీరుల స్తూపం వద్ద నివాళ్లర్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ విద్యుత్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి.

టిడిపి ఓట్లు తొలగిస్తున్నారు : చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నిరోధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి బోగస్ ఓట్లపై విచారణ జరిపించాలని చంద్రబాబు నాయుడు కోరారు. బాబు వెంట ఎంపిలు కేశినేని నాని, గల్లా జయదేవ్, కె.రామ్మోహన్ నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్, టిడిపి నేతలు ఎం. భరత్, కుటుంబరావు తదితరులు ఉన్నారు.

వారిది దుష్ప్రచారం : వైసిపి నేతలు

(మొదటి పేజీ తరువాయి)

5,800 నుంచి 6,000 వరకు దొంగ ఓట్లు తేలాయన్నారు. ఈ మేరకు పూర్తి వివరాలను పట్టికతో సహా అందచేసినట్లు తెలిపారు. ఎంపిలు మార్గాని భరత్, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులు, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, సంజీవ్ రెడ్డి, భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిన్నారిపై అత్యాచార నిందితుడికి యావజ్జీవం

ప్రజాశక్తి-వేటపాలెం (బాపట్ల)

ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయమూర్తి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపిన వివరాల ప్రకారం.. 2017లో బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో తన అమ్మమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై పక్క ఇంటిలో ఉన్న పోలయ్య లైంగిక దాడి చేశాడు. అమ్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో పోలయ్యకు యావజ్జీవ కారాగార శిక్ష, నాలుగు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఒంగోలు అడిషనల్ జడ్జి ఎంఎ సోమశేఖర్ సోమవారం తీర్పు ఇచ్చారు. ఏకకాలంలో శిక్షలు అమలు అయ్యేలా చేయాలని ఈ తీర్పులో పేర్కొన్నారు.



బోనులో చిక్కిన చిరుత

తిరుమలలో నాలుగో చిరుత బందీ

ప్రజాశక్తి -తిరుమల

శేషాచలం కొండల్లో చేపట్టిన 'ఆపరేషన్ చిరుత' సక్సెస్ అయింది. నాలుగో చిరుత ఆదివారం అర్ధరాత్రి బోనులో చిక్కింది. వారం రోజులుగా ఈ చిరుత కోసం అటవీ అధికారులు గాలిస్తున్నారు. బోను వద్దకు వచ్చినట్టే వచ్చి తప్పించుకుపోయేది. ఏడోమైలు వద్ద ఎట్టకేలకు బోనులో చిక్కింది. దీంతో 'ఆపరేషన్ చిరుత' సక్సెస్ అయిందని టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తం నాలుగు చిరుతలు..

గతంలో ఓ బాలుడిపై దాడి చేసిన చిరుతను బంధించి తిరిగి అడవిలోనే వదిలిపెట్టారు. దాంతో కలిపితే మొత్తం నాలుగు చిరుతలు బోనులో చిక్కాయి. ప్రస్తుతం బందీ అయిన చిరుతను తిరుపతి జూ పార్క్‌కి తరలిస్తున్నారు. అంటే మొత్తం జూలో మూడు చిరుతలు ఉంటాయి. అడవిలో వదిలిపెట్టిన చిరుత జాడ ఇప్పటి వరకు కనపడకపోవడంతో అది దట్టమైన లోపలి ప్రాంతాల్లోకి వెళ్లి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

550 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - మోతుగూడెం (అల్లూరి సీతారామరాజు జిల్లా)

గుట్టుచప్పుడు కాకుండా తరలుతున్న 550 కిలోల గంజాయిని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం గ్రామం వద్ద పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను సోమవారం ఎఎస్‌పి రాహుల్ మీనా మీడియాకు వివరించారు. దారకొండ గ్రామ శివారు నుంచి తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలకు 22 సంచుల్లో నిందితులు గంజాయిని తరలిస్తున్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన హృషి కేష్ పాత్రో, సుంద్రు హంతల్, తెలంగాణలోని నారాయణఖేడ్‌కు చెందిన శ్రీను జాదవ్, విజయ్ కుమార్, మహారాష్ట్రకు చెందిన మీనా సునీల్ బన్సోడె, రాహుల్ సునీల్ బన్సోడె గంజాయి తరలింపులో కీలకపాత్రధారులుగా ఉన్నారు. వారిని పోలీసులు విచారిస్తున్నారు. మీనా సునీల్ బన్సోడెపై ఇది వరకే ముంబై, పూణేలో గంజాయి కేసులు నాలుగు ఉన్నాయి. అక్రమంగా తరలిస్తున్న గంజాయి విలువ రూ.27 లక్షల 50 వేలు ఉంటుందని, తొమ్మిది మంది నిందితుల్లో ఐదుగురిని అరెస్టు చేశామని, మిగతా వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎఎస్‌పి తెలిపారు. మీడియా సమావేశంలో సిఐ అప్పలనాయుడు, ఎస్‌ఐ గోపాలరావు పాల్గొన్నారు.

దోసపాడు భూములు పేదలకివ్వాలి

- వ్యకాస అఖిల భారత సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్
- ఆక్రమిత చెరువుల్లో చేపలు పట్టి, గట్టుకు గండికొట్టి నిరసన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తన మాటల్లో ముఖ్యమంత్రి పేదల గురించి మాట్లాడుతూ చేతలు మాత్రం ధనవంతులకు అనుకూలంగా చేస్తున్నాయని, మోడీని ఆదర్శంగా తీసుకుని జగన్ తన పాలన సాగిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలంలోని దోసపాడు దళితులకు చెందిన అసైన్డ్ భూములను వెంటనే పేదలకు అప్పగించాలంటూ సోమవారం బాధితులతో కలిసి చెరువుల్లో చేపలు పట్టి, గట్టుకు గండికొట్టి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. అసైన్డ్ చట్టాన్ని సవరించేందుకు గతంలో మాజీ సిఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారని, చట్టాన్ని సవరించడంలో ఇబ్బందులు తెలపగా వెనక్కి తగ్గి కోనేరు రంగారావు కమిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. అన్యాక్రాంతమైన భూములను పేదలకు అప్పగించాలని, కుటుంబానికి ఎకరా భూమి ఇవ్వాలని, భూమి లేనిచోట 50 వరకూ కొబ్బరి చెట్లు ఇవ్వొచ్చని ఆ కమిషన్ పేర్కొందని అన్నారు. ఆయన కుమారుడు మాత్రం అసైన్డ్ చట్టాన్ని సవరించాలని చూస్తున్నారని విమర్శించారు. అసైన్డ్ చట్టం

బాధితులతో కలిసి చేపలు పడుతున్న వెంకట్

మార్పు అంటే ప్రభుత్వమే భూకబ్జాలకు పాల్పడడమే అని తెలిపారు. మా భూములు మాకివ్వండంటూ దోసపాడులో దళితులు, బిసిలు పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పేదల భూములు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత స్థాయిలో ఈ సమస్యను లేవనెత్తుతామని తెలిపారు. దోసపాడు భూపోరాటానికి సిఐటియు, రైతు, గిరిజన సంఘాలు మద్దతిస్తున్నాయన్నారు. ఈ సమస్యను ప్రజా ఉద్యమంగా మార్చి దళితులకు భూములు వచ్చేలా చేస్తామని తెలిపారు. శ్రమ, పోరాటం ఎప్పుడూ వృథా కావన్నారు. కేరళలో సిపిఎం ప్రభుత్వం పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు లేనివారికి స్థలాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, నాయకులు మహంకాళిరావు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి

- యుటిఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ తీర్మానం

ప్రజాశక్తి- ఒంగోలు

ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలని ఒంగోలులో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ తీర్మానించింది. ఒంగోలు ఎన్ఆర్ కళాక్షేత్రంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన యుటిఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ ఆది, సోమవారం నిర్వహించారు. కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టిన తీర్మానాలను యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మీడియాకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జిఒ నంబర్ 117 పేరుతో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పెంచేశారని, గతంలో ఉన్న 26 పీరియడ్లను 32కు పెంచారని, ప్రస్తుతం 42 నుండి 48 పీరియడ్లు బోధించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. వీటికి అదనంగా లెసన్ ప్లాన్లు, వర్క్ బుక్స్ దిద్దడం, డైరీలు, పరీక్షలు, మార్కులు అప్‌లోడింగ్, బైజుస్ ట్యాబ్‌ల నిర్వహణ, అనేక రకాల యాప్‌లతో విపరీతమైన ఒత్తిడి నెలకొందన్నారు. ఒత్తిడి తగ్గించి ప్రశాంత వాతావరణంలో బోధనకు అవకాశం కల్పించాలని తీర్మానించామన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంతరాలు తగ్గించే విధంగా విద్యావ్యవస్థ ఉండాలని చెప్పారు. దేశంలోని పౌరులందరికీ విద్య సమానంగా అందించాలని, శాస్త్రీయ పరిశోధనకు సృజనాత్మకతకు ప్రశ్నించే అవకాశం ఉండాలని, రాజ్యాంగ లక్ష్యాలు పెంపొందే విధంగా ఉండాలని, దేశంలో మతసామరస్యాన్ని నెలకొల్పాలని తీర్మానించారు. సిపిఎస్ రద్దు కోసం పోరాడే సంఘాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, సెప్టెంబర్ ఒకటిన పాత పెన్షన్ కోసం జరిగే పోరాటాలకు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానించారు. కెఎస్ఎస్ ప్రసాద్ ఈ తీర్మానాలన్నింటికి ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

కౌన్సిల్‌లో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్

జగన్ పాలనలో వ్యవసాయ శాఖ ఉందా?

- అధికారంలోకొచ్చాక పామాయిల్ రైతులను ఆదుకుంటాం
- రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో రాష్ట్రం
- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, చింతలపూడి

జగన్ పాలనలో పామాయిల్ రైతులు బాధితులుగా మారారని, మొక్కలు, ఎరువులు, పురుగుమందులు యంత్రాల్లో దేనికి సబ్సిడీ రావడంలేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. రైతుల ఆత్మహత్యల్లో మూడోస్థానంలో, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో రాష్ట్రం ఉందని అన్నారు. జగన్ పాలనలో అసలు వ్యవసాయ శాఖ ఉందా? అని ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర 197వ రోజు సోమవారం ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో కొనసాగింది. లింగపాలెం మండలం సుందర్రావుపేట నుంచి ప్రారంభమైన యాత్ర లింగపాలెం, వెలగపల్లి, చింతలపూడి మీదుగా తీగలవంచ గ్రామం వరకూ సాగింది. చింతలపూడిలో పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో లోకేష్ మాట్లాడారు. జగన్‌కు జే బ్రాండ్ లిక్కర్, ఇసుక అంటే ప్రేమ అని, రైతులు, వ్యవసాయం అంటే ద్వేషమని దుయ్యబట్టారు. టిడిపి అధికారంలోకొచ్చాక చింతలపూడి ప్రాజెక్టు భూబాధితులకు పరిహారం అందించి, రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత పథకం కింద రైతులకు ప్రతియేటా రూ.20 వేలు సాయం అందిస్తామన్నారు. దేశంలోనే ఎక్కువ ఆయిల్‌పామ్ మన రాష్ట్రంలోనే సాగవుతోందని తెలిపారు. ఇతర దేశాల్లో అయిల్ పామ్ రికవరీ రేటు 22 శాతం ఉంటే ఇక్కడ కేవలం 15.5 శాతం ఉందన్నారు. కొత్త పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టి రికవరీ రేటు పెంచేలా చేస్తామని హామీ ఇచ్చారు. 16 నెలలు జైల్లో ఉన్న జగన్ రైతులపైనా కేసులు పెడుతున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లో మెరుగైన పాలసీని అధ్యయనం చేసి పామాయిల్ బోర్డు ఏర్పాటు కూడా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

లోకేష్‌కు సమస్యలు విన్నవిస్తున్న మహిళలు

చీరాలలో జెవివి రాష్ట్ర మహాసభ

- 9, 10న నిర్వహణ : మురళీధర్

ప్రజాశక్తి- చీరాల (బాపట్ల)

సెప్టెంబర్ 9, 10న బాపట్ల జిల్లా చీరాలలో జరగనున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్ కోరారు. సోమవారం చీరాలలోని ఎన్‌జిఒ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం ప్రజలను ఎప్పటికప్పుడు జనవిజ్ఞానవేదిక చైతన్యవంతులను చేస్తూ మూఢనమ్మకాలను పాలద్రోలేందుకు కృషి చేస్తోందన్నారు. సమకాలీన పరిస్థితుల్లో ప్రజలల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సైన్స్ ప్రజల ఉమ్మడి ఆస్తి అని తెలిపారు. సూడో సైన్సు భావాలను ఖండించాలని కోరారు. సమాజ వృద్ధికి, ప్రజల్లో సైన్స్ ఆలోచనలను పెంపొందించడానికి ఈ మహాసభ ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుతం దేశంలో మూఢ నమ్మకాలు, అశాస్త్రీయ భావాలు పెరిగిపోయాయన్నారు. చంద్రయాన్-3 విజయాన్ని మహాసభలో స్ఫూర్తిదాయక అంశంగా చర్చిస్తామని చెప్పారు. ఇలాంటి పలు అంశాలపై జరగనున్న రాష్ట్ర మహాసభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులురెడ్డి, రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌కె.సుభాని, గాదె హరిహరరావు, చిన్నబాబు పాల్గొన్నారు.

టయోటా నూతన రూమియన్ బుకింగ్స్ షురూ..

బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తన నూతన రూమియన్ కోసం బుకింగ్‌లను తెరుస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల ఆవిష్కరించిన ఈ కారు ఎక్స్‌షోరూం ధరను రూ.10.29 లక్షల నుంచి రూ.13.68 లక్షలుగా నిర్ణయించింది. ఆరు గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్న ఈ అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బి-ఎంపివి అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్ ఫీచర్లతో తీసుకొచ్చినట్లు ఆ కంపెనీ తెలిపింది. సెప్టెంబర్ 8 నుండి డెలివరీలు ప్రారంభమవుతాయని అంచనా. సరికొత్త టొయోటా రూమియన్‌ను రూ.11,000 టోకెన్ మొత్తానికి తమ సమీప డీలర్ అవుట్‌లెట్ లేదా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది.

ఇండియన్ ఆయిల్ ప్రచారకర్తగా షెఫ్ సంజీవ్ కపూర్

హైదరాబాద్ : దిగ్గజ చమురు, గ్యాస్ కంపెనీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) బ్రాండ్ అంబా సీడర్‌గా ప్రముఖ షెఫ్ సంజీవ్ కపూర్‌ను నియమించు కుంది. తమ వినియోగదారులకు వంట సమయంలో గ్యాస్ వృధాను తగ్గించడానికి అనుసరించాల్సిన విధానాలపై సంజీవ్‌తో ప్రచారం కల్పించనున్నట్లు ఐఒసి పేర్కొంది. దీనికి సంబంధించిన నూతన వాణిజ్య ప్రకటనను ఐఒసి మార్కెటింగ్ డైరెక్టర్ వి సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె శైలేంద్ర, పి గుర్ ప్రసాద్, సందీప్ శర్మ, షెఫ్ సంజీవ్ కపూర్ ఆవిష్కరించారు.

గ్రీన్ జోన్ రద్దు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేపిటల్ రీజియన్ పరిధిలో గ్రీన్ జోన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు జిఒ 113ను సోమవారం జారీ చేసింది. నివాస ప్రాంతాలకు 500 మీటర్లు దాటి కూడా అనుమతులు ఇచ్చేందుకు సిఆర్‌డిఎకు అధికారం ఇచ్చింది. రియల్‌ఎస్టేట్, డెవలపింగ్ సంస్థల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వం ఇచ్చిన జిఒ 282ను రద్దు చేసింది. అమరావతిలో భూముల ధరలు దెబ్బతీసేందుకేనని రాజధాని రైతులు పేర్కొంటున్నారు.

త్వరలో నడికుడి ప్లాంట్‌లో ఉత్పత్తి

- కలర్ బ్యాంక్స్ టెక్నాలజీలోకి టెక్నో పెయింట్స్
- ఫార్చ్యూన్ గ్రూప్ ఫౌండర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : పెయింట్స్ తయారీ, విక్రయంలో ఉన్న టెక్నో పెయింట్స్ తాజాగా కలర్ బ్యాంక్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. భారత్‌లో ఐదారు కంపెనీలు మాత్రమే ఈ సాంకేతికతను వినియోగిస్తున్నాయని ఆ సంస్థ తెలిపింది. దిగ్గజాల సరసన చేరడంతో కంపెనీ ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని టెక్నో పెయింట్స్‌ను ప్రమోటు చేస్తోన్న ఫార్చ్యూన్ గ్రూప్ ఫౌండర్ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కలర్ బ్యాంక్స్‌తో 3,000 పైచిలుకు రంగులను నిముషాల్లో కస్టమర్లకు అందించేందుకు వీలవుతుందన్నారు. స్మార్ట్‌ఫోన్‌తో సైతం కలర్ బ్యాంక్స్‌ను ఆపరేట్ చేయగలిగేలా యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. తొలుత 1,000 మంది డీలర్ల వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటుడు మహేశ్ బాబు చేరికతో మారుమూల పల్లెలకూ కంపెనీ పాకిందన్నారు. కంపెనీ ఉత్పత్తులకు డీలర్ల నుంచి మంచి స్పందన ఉందని చెప్పారు. పలు రాష్ట్రాల్లో తమకు 1,000 మంది డీలర్లు ఉన్నారు. 2024 మార్చికల్లా డీలర్ నెట్‌వర్క్ 3,000లకు చేరుతుందని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. కంపెనీ రూ.100 కోట్లతో కొత్తగా మూడు ప్లాంట్లను నిర్మిస్తోందన్నారు. తెలంగాణలో హైదరాబాద్ సమీపంలోని పాశమైలారం, చేర్యాల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని నడికుడి వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబరుకల్లా కొత్త కేంద్రాల్లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

PUBLIC NOTICE

"IFFCO-MC Crop Science Private Limited ("**Plaintiff Company**") instituted a civil case titled as "IFFCO-MC Crop Science Private Limited vs **Sai Krishna Rythu Depot**" bearing case number CS SCJ No. 651/2022 against Sai Krishna Rythu Depot, on 10.06.2022, before Mr. Santosh Kumar Singh, Hon'ble Senior Civil Judge, Saket District Courts (South District), New Delhi ("**Hon'ble District Court**"). In this case, the Plaintiff Company seeks recovery of an amount of Rupees Two Lakhs Thirty-One Thousand Four Hundred and Forty-Three Only (INR 2,31,443) from Sai Krishna Rythu Depot. In its order dated 30.05.2023, the Hon'ble District Court has summoned Sai Krishna Rythu Depot, on the next date of hearing i.e., 12.09.2023. Therefore, Sai Krishna Rythu Depot, through its authorized representative, is required to be present in-person or through its pleader before the Hon'ble District Court at 10:00 AM on 12.09.2023. The last known address of Sai Krishna Rythu Depot, is Ground Floor, 1-43-50/3, Government College Road, Opposite SP Office, Taluk - Srikakulam, District - Srikakulam, Andhra Pradesh - 532001. In case of failure to comply with the above directions, the Hon'ble District Court may forfeit the right of Sai Krishna Rythu Depot, to present its defense(s), if any, before the Hon'ble District Court or may even pass an ex-parte judgment against Sai Krishna Rythu Depot and in favor of the Plaintiff Company. This publication is made under the direction(s) and order(s) of the Hon'ble Saket District Courts, New Delhi."
Should you have any queries in this regard, please contact us.
Warm regards,

Sd/-
JAIN & SAIGAL, LAW OFFICES
(Advocates on behalf of IFFCO MC Crop Science Private Limited)
Office: A-12, Basement, Jangpura Extension,New Delhi - 110014
M: +91 940-722-3688 E: shubhamsaigal@jslaw.in

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender No. 04/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III,
Date : 21-08-2023
Number of Works : 1 Value of Work : Rs. 118.05 Lakhs
Downloading Starting Date : 29-08-2023
Tender Closing Date : 12-09-2023
Note : Further details at http://tender.apeprocurement.gov.in
O/o EE-III(WS) Cell No. 81878 97599 Sd/- COMMISSIONER, GVMC

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
గన్నవరం బ్రాంచ్ (6082)
1-183, మీ సేవ కేంద్రం ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీమతి యండమూరి నవ్య దుర్గ మరియు శ్రీ యండమూరి దుర్గారావు** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము అకౌంట్ నెం. 6082619000063 క్రింద **రూ. 9,00,929.08/- (అక్షరాల తొమ్మిది లక్షల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు ఎనిమిది పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **05.06.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **23-08-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 23-08-2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 8,95,354.08** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయితీ ఏరియా మరియు గ్రామం, పంచాయితీ వార్డు నెం. 12, ఆర్.ఎస్. నెం. 171/10లో 122 చ॥గ॥ లేదా 102.04 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: కొండపాటి పాప యొక్క ఆస్తి - 39 లింకులు, దక్షిణం: 18 లింకులు వెడల్పు ఉమ్మడి బజారు - 67 లింకులు, పడమర: ఇస్సాొ కృపమ్మ యొక్క ఆస్తి - 36 లింకులు, ఉత్తరం: ఆర్.ఎస్.నెం.171/9లో భూమి - 67 లింకులు.

తేది: 23-08-2023
ప్రదేశం: గన్నవరం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

అనుబంధం-IV-A
(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN: L65922DL2005PLC136029) (''సెక్యూర్డ్ క్రెడిటార్'')**, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **రాహుల్ శశిధరన్ మరియు కుంబాలతు సుకుమారన్ శశిధరన్ నాయర్ అలియాస్ కె.ఎస్. శశిధరన్ నాయర్** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **18.08.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **17.08.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLVJW00230564**కింద బాకీవున్న **రూ. 38,35,501/- (ముప్పై ఎనిమిది లక్షల ముప్పై అయిదు వేల అయిదు వందల ఒక్క రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **20.09.2023**న మధ్యాహ్నం **02** నుంచి సాయంత్రం **04** గంటల మధ్య విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర **రూ. 22,00,000/- (ఇరవై రెండు లక్షల రూపాయలు మాత్రమే)** మరియు ధరావతు సొమ్ము (ఇఎండి) **రూ. 2,20,000/- (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)** అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సరిహద్దుల లోపల పటమటలంకలోని అశోక్ నగర్‌లో మరియు కృష్ణా జిల్లా పటమట ఎస్.ఆర్.ఒ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల లోపల ఆర్.ఎస్. నం. 225/4, మున్సిపల్ వార్డు నం. 32/1, పాత ఎసెస్‌మెంట్ నం. 31605/82ఎ, కొత్త ఎసెస్‌మెంట్ నం. 246122 డోర్ నం. 74-24-25/2లో 'సాయి కన్య టవర్స్' పేరు మరియు స్టైల్ కింద నిర్మించిన గ్రూప్ హౌస్‌లో మొత్తం 242 చదరపు గజాలు లేదా 202.34 చదరపు మీటర్ల మేరకు నిర్మించిన 28.0 చదరపు గజాలు లేదా 23.411 చదరపు మీటర్ల అవిభక్త మరియు అనిర్దిష్టమైన ఉమ్మడి హక్కు వాటా మరియు 72 చదరపు అడుగుల కారు పార్కింగ్ ఏరియాతో పాటు 3వ అంతస్తులో గల కామన్ ఏరియాతో పాటు 911 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్ నం. 1.

సదరు ఫ్లాట్‌కి సరిహద్దులు ఈ కింది విధంగా ఉన్నాయి:
పశ్చిమం : కామన్ కారిడార్ తూర్పు : ఓపెన్ టు స్కై
దక్షిణం : ఓపెన్ టు స్కై ఉత్తరం : ఓపెన్ టు స్కై

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ www.indiabullshomeloans.comలో ఇవ్వబడిన లింకును చూడండి. బిడ్డింగ్ కొరకు www.auctionfocus.inకి లాగ్ ఆన్ అవ్వండి.

తేదీ: 25.08.2023
స్థలం: విజయవాడ
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, అధీకృత అధికారి

అనుబంధం-IV-A
(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(CIN: L65922DL2005PLC136029) (''సెక్యూర్డ్ క్రెడిటార్'')**, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **రాహుల్ శశిధరన్ మరియు కుంబాలతు సుకుమారన్ శశిధరన్ నాయర్ అలియాస్ కె.ఎస్. శశిధరన్ నాయర్** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **18.08.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **17.08.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLVJW00230643**కింద బాకీవున్న **రూ. 38,45,621/- (ముప్పై ఎనిమిది లక్షల నలభై అయిదు వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **20.09.2023**న మధ్యాహ్నం **02** నుంచి సాయంత్రం **04** గంటల మధ్య విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర **రూ. 23,00,000/- (ఇరవై మూడు లక్షల రూపాయలు మాత్రమే)** మరియు ధరావతు సొమ్ము (ఇఎండి) **రూ. 2,30,000/- (రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)** అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సరిహద్దుల లోపల పటమటలంకలోని అశోక్ నగర్‌లో మరియు కృష్ణా జిల్లా పటమట ఎస్.ఆర్.ఒ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల లోపల ఆర్.ఎస్. నం. 225/4, మున్సిపల్ వార్డు నం. 32/1, పాత ఎసెస్‌మెంట్ నం. 31605/82ఎ, కొత్త ఎసెస్‌మెంట్ నం. 246122 డోర్ నం. 74-24-25/2లో 'సాయి కన్య టవర్స్' పేరు మరియు స్టైల్ కింద నిర్మించిన గ్రూప్ హౌస్‌లో మొత్తం 242 చదరపు గజాలు లేదా 202.34 చదరపు మీటర్ల మేరకు నిర్మించిన 28.0 చదరపు గజాలు లేదా 23.411 చదరపు మీటర్ల అవిభక్త మరియు అనిర్దిష్టమైన ఉమ్మడి హక్కు వాటా మరియు 72 చదరపు అడుగుల కారు పార్కింగ్ ఏరియాతో పాటు 3వ అంతస్తులో గల కామన్ ఏరియాతో పాటు 911 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్ నం. 2.

సదరు ఫ్లాట్‌కి సరిహద్దులు ఈ కింది విధంగా ఉన్నాయి:
పశ్చిమం : ఓపెన్ టు స్కై తూర్పు : కామన్ కారిడార్
దక్షిణం : ఓపెన్ టు స్కై ఉత్తరం : ఓపెన్ టు స్కై

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ www.indiabullshomeloans.comలో ఇవ్వబడిన లింకును చూడండి. బిడ్డింగ్ కొరకు www.auctionfocus.inకి లాగ్ ఆన్ అవ్వండి.

తేదీ: 25.08.2023
స్థలం: విజయవాడ
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, అధీకృత అధికారి

IBC-2016 క్రింద అమ్మకం ప్రకటన
కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది)
లిక్విడేటర్ వారి ఆఫీస్ : బి-713, వెస్ట్రన్ ప్లాజా, OU కాలనీ, H S దర్గా, హైదరాబాద్-500008.

ఇ-వేలం

మెసర్స్ కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది) CIN No.U70102TG2005PTC047611 రిజిష్టర్డు ఆఫీస్ : హౌస్ నెం. 8-3-1114/1, కేశవ్‌నగర్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073 వారి ఆస్థులు గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఉత్తర్వు **తేది. 13-08-2021** ననుసరించి నియమితులైన లిక్విడేటర్ వారిచే అమ్మకమునకు సంబంధించి బిడ్స్ కోరుతున్నట్లు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

వ. సంఖ్య	స్థిరాస్థి వివరములు	రిజర్వుధర	ధరావత్తు	బిడ్ పెంపుదల
1	కార్పొరేట్ ఋణగ్రహీత ఒకే మొత్తంగా (సంబంధిత ప్రాతిపదికన కొనసాగుతుంది) (కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క ఆస్థులు చేర్చబడిన మరియు మినహాయించిన వాటి గురించి పూర్తి వివరములకు దయచేసి ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌ను చూడగలరు.	రూ॥ 8.00 కోట్లు	రూ॥ 0.80 కోట్లు	రూ॥ 8.00 లక్షలు

1) అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" "నో రీకోర్స్" అనే ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.
2) ఇ-వేలం వేదిక ద్వారా క్రింది సంతకందారునిచే అమ్మకం నిర్వహించబడుతుంది (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనల వివరముల కొరకు ఆసక్తిగల ధరఖాస్తుదారులు https://www.bankeauctions.com నందు లభించు పూర్తి ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌ను చూడవచ్చును లేదా లిక్విడేటర్ :kanakadhara.liq@gmail.com నకు ఇ మెయిల్ పంపడం ద్వారా పొందవచ్చును.
4) ఇ-వేలం వివరములకు సంప్రదించండి : శ్రీ ధరణీకృష్ణ, ఫోన్ నెం. 9948182222, ఇ-మెయిల్ : dharani.p@c1india.com లేదా telangana@c1india.com.
5) స్థలం తనిఖీ మరియు ఆస్థి సంబంధిత విచారణలు కొరకు దయచేసి ఇ-మెయిల్ kanakadhara.liq@gmail.com నకు పంపండి
6) బిడ్స్ దాఖలు చేయుటకు ఆసక్తిగల అర్హులైన బిడ్డర్స్ బ్యాంక్ ఇ-వేలముల వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవలసిందిగా కోరుచున్నాము
7) ఇ-వేలం అంగీకరించుటకు లేదా రద్దుచేయుటకు లేదా పొడిగించుటకు లేదా ఏదైనా నియమ నిబంధన సవరించుటకు లిక్విడేటర్ హక్కు కలిగియున్నారు.
8) ఆసక్తిగల బిడ్డర్స్ తమ ఆసక్తి వ్యక్తీకరణ (EOI) దాఖలు చేయుటకు ఆఖరు తేది మరియు సమయం 20-09-2023న సా॥ 5.00 గం॥ల వరకు
9) అర్హులైన బిడ్డర్స్ ధరావత్తు చెల్లింపు మరియు ఇతర ఫారములు దాఖలు చేయుటకు ఆఖరు తేది మరియు సమయం 25-09-2023న సా॥ 5.00 గం॥ల వరకు
10) ఇ-వేలం తేది మరియు సమయం : 28-09-2023 ఉ॥ 11.00గం॥ల నుండి 11.30 మధ్యన

తేది. : 29-08-2023
ప్రదేశం : హైదరాబాద్
రాజేష్ చిల్లలే
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
లిక్విడేటర్ కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఇ-మెయిల్ : kanakadhara.liq@gmail.com

సంపాదకీయం

మతం రంగు !

కాదేదీ కవితకనర్హం అన్నట్లుగా మతం రంగు పులిమే విషయంలో మోడీ ప్రభుత్వానికి, బిజెపి, పరివారానికి ఈ రంగం ఆ రంగం అనే తేడా లేదు. చంద్రయాన్-3 సక్సెస్‌నూ వదలడం లేదు. చంద్రయాన్ విజయానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు సాగించిన కృషి అసామాన్యమైనది. కాగా ఈ సందర్భానికి సైతం మతాన్ని అంటగట్టడం, తమ ఖాతాలో వేసుకొని ప్రచారం చేసుకోవడం, ఎన్నికల్లో రాజకీయ లబ్ధికి ప్రధాని మోడీ, ఆయన పార్టీ ఆరాట పడటం అభ్యంతరకరం. దేశ ప్రధానిగా చంద్రయాన్ వంటి ప్రయోగాన్ని సాకారం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడాన్ని, శాల్యూట్ చేయడాన్ని ఎవరూ తప్పుపట్టరు. ఇక్కడ మోడీ చేసిన విన్యాసాలే విస్తుగొల్పుతాయి. దక్షిణాఫ్రికా, గ్రీస్ దేశాలకు నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వెళ్లిన మోడీ, అక్కడి నుంచి నేరుగా బెంగళూరులోని ఇస్రోకు వేకువజామునే వెళ్లి సైంటిస్టులను కలుసుకోవడం పక్కా ప్రచారం కోసమే. అంతేనా, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా ఆ కార్యక్రమంలో పాల్గొననివ్వలేదు. అక్కడ కాంగ్రెస్ సర్కారు ఉంది కాబట్టే మోడీ ప్రొటోకాల్‌ను పాటించలేదని అర్థమవుతూనే ఉంది.

చంద్రుడిపై విక్రమ్ లాంచర్ అడుగిడిన ప్రాంతానికి 'శివ శక్తి' పేరుపెట్టడం మతతత్వ ఎజెండాలో భాగమే. ఒక వైపు శాస్త్ర విజ్ఞాన విజయాలను వేనోళ్ల కీర్తిస్తూనే మరో వైపు ఒక మత ప్రమేయంతో ముడిపడిన పేరు పెట్టి సైన్సును, శాస్త్రవేత్తలను, చివరికి రాజ్యాంగాన్ని మోడీ ఘోరంగా అవమానించారు. అదే చేత్తో ప్రజల, భావి భారత పౌరుల మెదళ్లలో మత బీజాలు నాటేందుకు ఒడిగట్టారు. ఒక లౌకిక ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన విజ్ఞాన ప్రయోగాలకు ఒక మతానికి చెందిన దేవుళ్ల పేర్లు పెట్టడం తగని పని. ప్రాచీన కాలంలో ఖగోళ శాస్త్రాన్ని ప్రపంచానికి అందించింది మన ఆర్యభట్ట. మన ఇస్రో అంతరిక్షంలోకి ప్రయోగించిన తొలి ఉపగ్రహానికి ఆర్యభట్ట పేరు పెట్టారు. అప్పుడు బిజెపి సర్కారు అధికారంలో ఉండి ఉంటే ఏ దేవుడి పేరు పెట్టేవారో? ఆయా రంగాల్లో విశిష్ట సేవలందించిన మహనీయుల పేర్లు పెట్టడం ఆనవాయితీ. మన రాష్ట్రంలోని శ్రీహరికోట స్పేస్ సెంటర్‌కు సతీష్ ధావన్, తిరువనంతపురంలోని ఇస్రో కేంద్రానికి విక్రమ్ సారాభాయి పేరు పెట్టిందీ ఆ ఆనవాయితీతోనే. చంద్రుడిపై విక్రమ్ లాంచర్ తొలి అడుగులను రామాయణంలోని 'అంగథ్' అడుగులతో మోడీ పోల్చడమూ మత ఎజెండాతోనే. ఇక చంద్రుడిపై 2019లో చంద్రయాన్-2 లాంచర్ కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగ' పేరు పెట్టారు మోడీ. పడిపోయిన ప్రదేశానికి జాతీయ జెండా పేరు, సక్సెస్ ప్లేస్‌కు మతం పేరు పెట్టడంలోనే వారి చిత్తశుద్ధి కనిపిస్తుంది.

ప్లాస్టిక్ సర్జరీలు మొదలుకొని కరోనా మందు వరకు అన్నీ వేదాల్లో ఉన్నాయని మోడీ, బిజెపి, పరివారం ప్రచారం చేయడం చూస్తున్నాం. గ్రహాల సంచారం బట్టి మనుషుల భూత, వర్తమాన, భవిష్యత్తు నిర్ణయించబడతాయనే జ్యోతిష్యాన్ని విశ్వవిద్యాలయాల్లో బోధనాంశం చేస్తున్నారు. ఆవు పేడ, ఆవు మూత్రాలను సర్వరోగ నివారిణిగా చెబుతున్నారు. శాస్త్ర విజ్ఞానం దండగ అంటున్నారు. వారే చంద్రయాన్‌ను భుజానేసుకోవడం పూర్తి భిన్నం. సందర్భం ఏంటనేది కాదు ప్రచారం, రాజకీయ లబ్ధే బిజెపి టార్గెట్. మోడీ జమానాలో స్పేస్ టెక్నాలజీలోనూ ప్రైవేటీకరణ మొదలైంది. పరిశ్రమగా చూడమంటున్నారు. వ్యాపారంలో భాగంగా ఇతర దేశాల ఉపగ్రహాలను ఇక్కడ ప్రయోగిస్తున్నారు. వాటి వెనుక సామ్రాజ్యవాద దేశాల ఒత్తిడి లేకపోలేదు. గతంలో పని చేసిన ఒక ఇస్రో ఛైర్మన్‌పై అవినీతి ఆరోపణలొచ్చాయి. కొంత మంది ఛైర్మన్లు ప్రయోగాలకు ముందు గుళ్లు గోపురాలు సందర్శించి సైన్సును చులకన చేశారు. వేదాల్లోనే ఉన్నాయంటూ ప్రస్తుత ఛైర్మన్ సోమనాథ్ ప్రసంగం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. విదేశాల్లో ఉన్నా మనసంతా చంద్రయాన్ పైనేనన్న మోడీ ప్రభుత్వమే ఆ ప్రయోగం సక్సెస్‌కు అహర్నిశలు పని చేసిన రాంచీ హెచ్‌ఎఫ్‌సి ఇంజనీర్లు, సిబ్బందికి సంవత్సరం నుంచి జీతాలు ఇవ్వట్లేదు. ఇదీ చంద్రయాన్ విజయానికి కృషి చేసిన వారిపై మోడీ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ. మన ఇస్రో సూర్యునిపై అధ్యయనానికి సిద్ధమవుతోంది. మరిన్ని గ్రహాలపై ప్రయోగాలకూ సై అంటోంది. శాస్త్ర విజ్ఞానం విశ్వ మానవాళి అభివృద్ధికి ఉపయోగపడాలి. ఇక్కడ మానవ మేధస్సుకు తప్ప పుక్కిటి పురాణాలకు, మతానికి తావివ్వడం తగని పని.

మహనీయుల మాట



మేధావులు మౌనం వహించినప్పుడు మూర్ఖుల సంఖ్య రెట్టింపు అవుతుంది. ఇది ఎదిగే సమాజ ఉనికికే ప్రమాదం.

- నెల్సన్ మండేలా

ప్రజాస్వామ్యం

యూనివర్సిటీల విధ్వంసం



దేశంలోని యూనివర్సిటీలను బిజెపి ప్రభుత్వం భారీ ఎత్తున ధ్వంసం చేస్తోంది. వాటి వ్యవస్థలను విధ్వంసం చేశాక కలిగే నష్టాన్ని పూడ్చడం అంత తేలికైన విషయం ఏమీ కాదు. యూనివర్సిటీలు అంటే కొన్ని భవనాల సముదాయం మాత్రమే కాదు. అక్కడ కేవలం పాఠాలను బోధించడం మాత్రమే జరుగుతుంది అనుకోరాదు. ఏ కోచింగ్ సెంటర్ లోనైనా పాఠాలను బోధించవచ్చు. యూనివర్సిటీ అంటే అక్కడ ఆలోచనకు విలువ ఉండాలి. అలా ఆలోచనకు విలువనిచ్చే శీలవంతమైన వాతావరణాన్ని రూపొందించాలి.



ప్రభాత్ పట్నాయక్

బిజెపి పాలనకు ప్రజానీకం ముగింపు పలికిన అనంతరం భారతీయ సమాజానికి, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టాన్ని పూడ్చుకునే పని జరుగుతుంది. ఐతే రెండు అంశాలలో అది చేస్తున్న విధ్వంసాన్ని పూడ్చడం చాలా కష్టమౌతుంది. మొదటిది: బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేస్తున్న పురాతన, చారిత్రిక కట్టడాలను తిరిగి నిర్మించుకోవడం. ఈ విధ్వంసం బాబ్రీ మసీద్ కూల్చివేతతో మొదలైంది, కేవలం రెండు మతాల ప్రజల నడుమ విద్వేషపూరిత వాతావరణాన్ని సృష్టించడం ఒక్కటే కాదది. 400 సంవత్సరాలకు పైబడిన చరిత్ర ఉన్న ఆ పురాతన కట్టడాన్ని ఏమాత్రం నాగరికత ఉన్న వారైనా ఆ విధమైన వినాశనానికి పూనుకోరు. కనీసం ప్రజల పట్ల ఏ పాటి గౌరవ మర్యాదలున్నా ఆ విధమైన వినాశనానికి సిద్ధపడరు. ఈ విధ్వంస ధోరణి ఆ తర్వాత కూడా కొనసాగుతోంది. పార్లమెంటు భవనానికి పక్కనే మరొక నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఎంతో శ్రద్ధతో రూపొందించిన పాత లే-ఔట్‌కు లోబడి వ్యవహరించాలన్న కనీసమైన బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదు (ఆ లే-ఔట్‌ను పాత వలస పాలకులు రూపొందించారని, దానిని ఖాతరు చేయనవసరం లేదని చెప్పడం ఎంతమాత్రమూ సమర్థనీయం కాదు.).

ఇక రెండవ అంశం: దేశంలోని యూనివర్సిటీలను బిజెపి ప్రభుత్వం భారీ ఎత్తున ధ్వంసం చేస్తోంది. వాటి వ్యవస్థలను విధ్వంసం చేశాక కలిగే నష్టాన్ని పూడ్చడం అంత తేలికైన విషయం ఏమీ కాదు. యూనివర్సిటీలు అంటే కొన్ని భవనాల సముదాయం మాత్రమే కాదు. అక్కడ కేవలం పాఠాలను బోధించడం మాత్రమే జరుగుతుంది అనుకోరాదు. ఏ కోచింగ్ సెంటర్ లోనైనా పాఠాలను బోధించవచ్చు. యూనివర్సిటీ అంటే అక్కడ ఆలోచనకు విలువ ఉండాలి. అలా ఆలోచనకు విలువనిచ్చే శీలవంతమైన వాతావరణాన్ని రూపొందించాలి. అలా చేయడానికి కొంత సమయం పడుతుంది. మూడవ ప్రపంచ దేశాలలో ఆ విధమైన వాతావరణాన్ని సృష్టించడం చాలా కష్టం. ఐతే ఆ విధమైన వాతావరణం ఉన్న కొద్ది కేంద్రాలనైనా భారతదేశం రూపొందించుకోగలిగింది. ఇది గొప్ప విషయం. దీనికి దోహదం చేసిన అంశాలలో మన దేశం పెద్దదిగా ఉండడం ఒక కారణం. మన ఇరుగు పొరుగు దేశాల యూనివర్సిటీలలోని మేధావులు తమ తమ దేశాలలో విద్యావిషయికంగా ఒక సక్రమమైన వాతావరణాన్ని నిర్మించుకునేందుకు తగిన వనరులు లేవని వాపోతుంటారు. అదొక్కటే కాదు. మన భారతీయ సమాజంలో లోతైన, గంభీరమైన ఆలోచనల పట్ల అందరికీ గౌరవం ఉంది. ఆ విధమైన ఆలోచనలతో వారు ఏకీభవించకపోయినా, వాటిని గౌరవించే సాంప్రదాయం ఉంది.

ఫాసిస్టు స్వభావంతో ఉండే సంస్థలకు స్వయంగా అటువంటి గంభీరమైన ఆలోచనలు అంటూ ఏమీ ఉండవు. అంతేగాదు, అటువంటి ఆలోచనల పట్ల వాటికి ఏమాత్రమూ గౌరవం ఉండదు కూడా. దేశంలో ఉన్న కొద్దిపాటి గంభీరమైన మేధో కేంద్రాలను అన్నింటినీ ఎలాగైనా నాశనం చేయడానికి ఒక పద్ధతి ప్రకారం మొండిగా సాగుతోంది. యూనివర్సిటీలపై బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న ఈ దాడి వలన దేశానికి ఎనలేని నష్టం కలుగుతుంది.

మొదట్లో ప్రభుత్వ యూనివర్సిటీలతో మొదలైన ఈ దాడి ఇప్పుడు ప్రైవేటు యూనివర్సిటీలకు సైతం పాకింది. ప్రపంచంలోని అత్యుత్తమ డిగ్రీ కోర్సులను బోధించే ఢిల్లీ యూనివర్సిటీ, సామాజిక శాస్త్రాలలో తమ వద్ద జరిగే చర్చలతో సామ్రాజ్యవాద దేశాలకు విద్యా రంగంలో గల ఆధిపత్యాన్ని సవాలు చేయగలిగిన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, రవీంద్రనాథ్ టాగూర్ దృక్పథంతో రూపొందిన విశ్వభారతి యూనివర్సిటీ- ఇవన్నీ ఇప్పుడు తమ గత వైభవాన్ని కోల్పోయి శిథిలాలుగా మిగిలాయి. ఆర్‌ఎస్‌ఎస్‌కు సంపూర్ణ విధేయతను కలిగివుండడమే ప్రధాన అర్హతగా ఉన్న వ్యక్తులను వీటికి ఉప కులపతులుగా నియమించింది బిజెపి ప్రభుత్వం. యూనివర్సిటీలను తమ "స్వాధీనం లోకి" తెచ్చుకునే లక్ష్యంతో తగిన విద్యార్హతలుగాని ప్రమాణాలు గాని లేనివారిని బోధనా సిబ్బందిగా అడ్డగోలు నియామకాల ద్వారా నింపివేసింది. విద్యార్థులను కూడా ఆ విధమైన కొలబద్దల ఆధారంగానే తీసుకుంది. యూనివర్సిటీలలో ఉండే వివిధ అకడమిక్ సంస్థలను, తనకు లొంగివుండే వారితో నింపివేసింది. డీన్ లుగా, ఛైర్‌పర్సన్ లుగా ఉండే తన బంటుల పదవీకాల పరిమితులు అయిపోయినా, వారినే కొనసాగిస్తోంది. ఈ చర్యలతో యూనిర్సిటీలలో ఉండే చైతన్యశీలమైన ప్రజాస్వామిక వాతావరణం, విలువలు నాశనమయ్యాయి. తనకు అనుయాయులుగా వ్యవహరించే గూండాలను దింపి తమను వ్యతిరేకించేవారిని భయభ్రాంతులకు గురిచేసింది. అంతేకాదు. ఒకప్పుడు ఉన్నత విద్యా, బోధనా ప్రమాణాలకు పేరుపొందిన ఈ ప్రతిష్టాత్మక విద్యాకేంద్రాలలోని విద్యా ప్రమాణాలను కూడా నీరుగార్చింది. ఇవన్నీ చాలవన్నట్టు ఈ యూనివర్సిటీలకు నిధుల కొరతను కూడా కలిగించింది.

ఇప్పుడు ఈ తరహా దాడి ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు కూడా వ్యాపించింది. ప్రభుత్వ రంగ యూనివర్సిటీలు బలహీనపడుతున్న కాలంలో ఈ ప్రైవేటు యూనివర్సిటీలు ఏర్పడ్డాయి. అశోకా యూనివర్సిటీలో జరిగింది చూస్తే అటువంటిది ఇంకెక్కడా జరిగివుండదని అనిపిస్తుంది. ఆ యూనివర్సిటీలోని ఒక అధ్యాపకుడు ఒక అకడమిక్ పేపర్‌ను రూపొందించాడు. సేకరించిన గణాంకాలను చాలా శ్రద్ధగా విశ్లేషించి, దాని ఆధారంగా రూపొందించిన పత్రం అది. 2019 పార్లమెంట్ ఎన్నికలలో కొన్ని నియోజక వర్గాలలో ఎన్నికల ఫలితాలను తారుమారు చేసినట్టు ఆ పత్రం నిర్ధారించింది. ఈ మాదిరి పరిశోధనా పత్రాలు యూనివర్సిటీలలోనే తయారు కావాలి. కాని బిజెపికి చెందిన సోషల్ మీడియా మూకలు ఆ అధ్యాపకుడిపై ఒక్కపెట్టున విరుచుకుపడ్డాయి. అదే సమయంలో ఆ యూనివర్సిటీ యాజమాన్యం ఆ పరిశోధనా పత్రంతో తనకేమీ సంబంధం లేదంటూ ప్రకటించింది. యూనివర్సిటీకి విరాళాలు ఇచ్చే వారితో ప్రధానంగా ఏర్పడిన యూనివర్సిటీ గవర్నింగ్ బాడీ ఈ విద్యాపరమైన పరిశోధనా పత్రాన్ని చర్చించి దానిలో కొన్ని మార్పులను కూడా సూచించింది. నిజానికి గవర్నింగ్ బాడీ పని కాదది. ఈ పరిణామాల అనంతరం ఆ అధ్యాపకుడు తన రాజీనామాను సమర్పించాడు. ఐతే యూనివర్సిటీ ఈ విషయంలో వ్యవహరించిన తీరు పట్ల అతను పని చేసిన విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతేగాక, అతడిని తిరిగి విధులలోకి తీసుకోకపోతే నిరసనలకు దిగవలసి వస్తుందంటూ హెచ్చరించింది.

ప్రైవేటు యూనివర్సిటీల గవర్నింగ్ బాడీ అంటే దానిలో కొంతమంది వ్యాపారవేత్తలు దాతల పేరుతో ఉంటారు. అటువంటి గుంపు ఒక అకడమిక్ పేపర్ మీద తీర్పు చెప్పడానికి తయారవడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ విషయం అశోకా యూనివర్సిటీ అధికారులకు గాని, ఆ గవర్నింగ్ బాడీ సభ్యులకు గాని తెలియనిదేమీ కాదు. కాని వాళ్ళకి బిజెపి ప్రభుత్వం అంటే ఉన్న భయం వల్ల వారంతా ఆ విధంగా ప్రవర్తించారు. తనపై ఏ విమర్శ చేసినా అలా చేసినవారిపట్ల శత్రుపూరితంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అది కేవలం ఒక విద్యావిషయిక పత్రం రూపంలో వచ్చినా సరే దానిని సహించదు. ఆ సంగతినే ఆ యూనివర్సిటీ అధికారుల ద్వారా, గవర్నింగ్ బాడీ ద్వారా యూనివర్సిటీ మొత్తానికి తెలియజెప్పింది బిజెపి.

ఒక యూనివర్సిటీగా తనను పరిగణించాలనుకునే ఏ సంస్థా ఇటువంటి పరిస్థితులను సహించదు. దేశంలో పేదరికం అంతకు ముందు కాలంలో కన్నా బిజెపి పాలనా కాలంలో పెరిగిందంటూ ఎవరైనా ఒక పరిశోధనా పత్రం సమర్పిస్తే దానిని రాసిన వ్యక్తికీ ఇదే గతి పడుతుందన్నమాట. గణాంకాల ఆధారంగా ఒకానొక పత్రం గనుక వ్యవసాయ సంక్షోభం కొనసాగుతున్న ఫలితంగా గ్రామీణ తలసరి ఆదాయం అంతకు మునుపటి కన్నా బిజెపి పాలనాకాలంలో తగ్గిపోయిందని నిర్ధారిస్తే, దానిని అధికారులు ఆదేశించిన విధంగా మార్పులు చేయవలసిందే అన్నమాట. ఇటువంటి నేపథ్యంలో పరిశోధన అంటే బిజెపి ప్రభుత్వం ప్రచారం చేసుకునే కరత్రాలను రూపొందించడమే ఔతుంది. యూనివర్సిటీలలో బోధన అనేది ఎప్పటికప్పుడు అక్కడ జరిగే పరిశోధనల ప్రాతిపదికన తన ప్రమాణాలను పెంచుకుంటూ పోతుంది. మరి ఆ పరిశోధనే నిలిచిపోతే బోధన కూడా దారీ తెన్నూ లేకుండా అయిపోతుంది. అంటే ఆ యూనివర్సిటీ చచ్చిపోయినట్టే లెక్క.

ఈ నిర్ధారణ మరీ అతిగా ఉందని కొందరు అనుకోవచ్చు. ప్రతీ ప్రైవేటు యూనివర్సిటీలోనూ అధికారులు, విరాళాలిచ్చే దాతలు ఆ యూనివర్సిటీ విద్యా వాతావరణం మీద చాలా బలమైన ప్రభావాన్ని చూపించడం సహజమేనని వారు చెప్పవచ్చు. ఉత్తర అమెరికా ఖండంలోని యూనివర్సిటీలలో వాళ్ళు అటువంటి బలమైన ప్రభావాన్ని చూపించడం, అక్కడ నియామకాలను నియంత్రించడం పరిపాటి. పాతరోజుల్లో ఉత్తర అమెరికా యూనివర్సిటీలు విద్యావేత్తలైన యూదులపట్ల ప్రతికూల వైఖరిని, వివక్షతను పాటించారు. ఇప్పటికాలంలో పాలస్తీనా పోరాటం పట్ల, సానుభూతి ప్రదర్శించేవారి పట్ల అటువంటి వైఖరినే అవలంబిస్తున్నారు. ఇక మార్క్సిస్టుల పట్ల ఆ యూనివర్సిటీలు ప్రదర్శించే వివక్షత సంగతి చెప్పనక్కరలేదు. పాల్ ఎం స్వీజీ (ప్రముఖ మార్క్సిస్టు రాజకీయ, ఆర్థికవేత్త) గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరించమని కోరుతూ చాలా యూనివర్సిటీల నుండి వచ్చే ఆహ్వానాలను తిరస్కరించవలసి వచ్చింది. ఆ యా యూనివర్సిటీలలో బోధన నిమిత్తం తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన మార్క్సిస్టు పరిశోధకులను తొలగించేందుకు అతని పర్యటనలను ఒక సందర్భంగా ఆ యూనివర్సిటీల యాజమాన్యాలు ఉపయోగించుకోవడమే అతను ఆహ్వానాలను తిరస్కరించ డానికి కారణం.

ఐతే, విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలలో అధికారులుగాని, విరాళాలిచ్చే పారిశ్రామికవేత్తలు గాని ప్రదర్శించే వివక్షత, కక్ష సాధింపులకు, ఇక్కడ ప్రస్తుతం భారతదేశంలో యూనివర్సిటీలలో సాగుతున్నదానికి రెండ మౌలికమైన తేడాలు ఉన్నాయి. మొదటిది: అక్కడ జరిగే అణచివేతల వెనుక ప్రభుత్వం జోక్యం కనిపించదు. అక్కడ దాతలకుండే పక్షపాత ధోరణి కాని, వారు పాలక ప్రభుత్వం పట్ల సానుకూల వైఖరి తీసుకోవడం కాని వారి చర్యలకు దోహదం చేసివుండవచ్చు. కాని ప్రత్యక్ష రాజకీయ జోక్యం, బ్లాక్ మెయిలింగ్ వంటివి ఉండవు. ఇక రెండవది: విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలలో గవర్నింగ్ బాడీలు గాని, అధికారులు గాని అక్కడ విద్యా విషయికంగా రూపొందిన పరిశోధనా పత్రాల విషయంలో జోక్యం కలిగించుకోవడం చాలా అరుదు. అన్ని పరిశోధనా పత్రాలనూ ఆ పరిశోధకులకు మార్గదర్శకులుగా వ్యవహరించే ప్రొఫెసర్లు స్వతంత్రంగా, ఎటువంటి ఒత్తిడులూ లేకుండా పరిశీలించి చూస్తారు. ఆ పత్రాలలో ఉండే విషయాన్ని మార్చివేయాలన్న వత్తిడి, జోక్యం బైటనుండి ఉండవు. కాని ఇక్కడ అశోకా యూనివర్సిటీలో జరిగింది మాత్రం చాలా అసాధారణమైన విషయం. ఒక ఫాసిస్టు రాజ్యం విమర్శను ఏ మాత్రమూ సహించలేకపోవడం, ఆ విమర్శ పూర్తిగా విద్యావిషయికమైనదైనా, దానిని అణచివేయాలనుకోవడం, ఆ విమర్శలు వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చడానికి పూనుకోవడం ఇక్కడ కనిపిస్తోంది.

అశోకా యూనివర్సిటీలో జరిగింది మాత్రం చాలా అసాధారణమైన విషయం. ఒక ఫాసిస్టు రాజ్యం విమర్శను ఏ మాత్రమూ సహించలేకపోవడం, ఆ విమర్శ పూర్తిగా విద్యావిషయికమైనదైనా, దానిని అణచివేయాలనుకోవడం, ఆ విమర్శలు వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చడానికి పూనుకోవడం ఇక్కడ కనిపిస్తోంది.

కాని, అటువంటి ధోరణి ఫలితంగా సామాజిక శాస్త్రాలలో ఏ విధమైన పరిశోధనలూ జరిగేందుకు అవకాశమే లేకుండా పోతుంది. సామాజిక శాస్త్రాలు ప్రధానంగా సమాజంతో, అందులో జరిగే పరిణామాలతో ముడిపడి వుంటాయి. ఆ పరిణామాలు ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలతోను, ప్రభుత్వం చేపట్టే చర్యలతోను ముడిపడి వుంటాయి. వాటన్నింటినీ అధ్యయనం చేయకుండా వాటి ఫలితాలను వాస్తవిక దృష్టితో చూడకుండా , ఒక పరిశోధకుడు తన శోధనను ఏవిధంగా సాగించగలుగుతాడు?

పరిశోధనలకు పడే కళ్ళెం సామాజిక శాస్త్రాల దగ్గరే ఆగిపోతుందని అనుకోకూడదు. త్వరలోనే ప్రకృతి శాస్త్రాలలోని పరిశోధనలకూ ఇదే గతి పడుతుంది. హిందూత్వ శక్తులు ప్రచారం చేసే మూఢనమ్మకాలను ఈ రంగాలలో జరిగే శాస్త్ర పరిశోధనలు ప్రశ్నిస్తాయి. అప్పుడు హిందూత్వ శక్తులు జోక్యం చేసుకుని ఆ పరిశోధనలను తిరగరాయాలని ఒత్తిళ్లు తెస్తాయి. అప్పుడు యూనివర్సిటీల హేతుబద్ధతే అదృశ్యం అయిపోతుంది. ఇక ఆ యూనివర్సిటీలు కోచింగ్ సెంటర్ల స్థాయికి దిగజారుతాయి.

పరిశోధనలకు పడే కళ్ళెం సామాజిక శాస్త్రాల దగ్గరే ఆగిపోతుందని అనుకోకూడదు. త్వరలోనే ప్రకృతి శాస్త్రాలలోని పరిశోధనలకూ ఇదే గతి పడుతుంది. హిందూత్వ శక్తులు ప్రచారం చేసే మూఢనమ్మకాలను ఈ రంగాలలో జరిగే శాస్త్ర పరిశోధనలు ప్రశ్నిస్తాయి. అప్పుడు హిందూత్వ శక్తులు జోక్యం చేసుకుని ఆ పరిశోధనలను తిరగరాయాలని ఒత్తిళ్లు తెస్తాయి. అప్పుడు యూనివర్సిటీల హేతుబద్ధతే అదృశ్యం అయిపోతుంది. ఇక ఆ యూనివర్సిటీలు కోచింగ్ సెంటర్ల స్థాయికి దిగజారుతాయి.

మోడీ ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్ గురించి గొప్పలు చెప్పుకుంటూ వుంటుంది. ఆత్మనిర్భరత అంటే స్వావలంబన అని అర్థం. ఒక దేశంలోని యూనివర్సిటీలను ధ్వంసం చేసిన తర్వాత ఇక ఆ దేశం ఆత్మనిర్భరత ఏ విధంగా సాధించగలుగుతుంది ?

(స్వేచ్ఛానుసరణ)

వ్యాఖ్య

విద్యుత్ బస్సులు - దాచిన వాస్తవాలు

ఈ విద్యుత్ బస్సులను ప్రయివేటు వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయాలి. అందుకు వచ్చే సబ్సిడీ వారికే చెల్లించబడుతుంది. ప్రయివేటు వ్యక్తులే ఆర్.టి.సి ల ద్వారా బస్సులు నడపాలి. అందుకుగాను ఆర్.టి.సి లు వారికి డబ్బులు చెల్లించాలి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న బస్సులు ఇదే తరహాలో నడుస్తున్నాయి. వీటిపై టి.ఎస్ ఆర్.టి.సి.కి వచ్చే ఆదాయం కంటే ప్రయివేటు వారికి చెల్లించే మొత్తమే ఎక్కువ. దేశం మొత్తంలో విద్యుత్ బస్సుల కథ ఇదే. ఈ విధానం ఆర్.టి.సి.లకు గుదిబండ అయింది.

ఆర్. లక్ష్మయ్య

ఇటీవలి కాలంలో విద్యుత్ బస్సులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నది. అందుకుగాను వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నది. పర్యావరణ హితం కోసమే ఇదంతా చేస్తున్నట్లు చెబుతున్నది. వాస్తవాలను ఒకసారి పరిశీలిద్దాం. భారత దేశంలో విడుదల అవుతున్న కాలుష్యంలో పరిశ్రమల ద్వారా 50 శాతం, వాహనాల ద్వారా 20 నుండి 30 శాతం, ఇతరత్రా కారణాల ద్వారా మిగతా కాలుష్యం విడుదల అవుతున్నది. దేశంలో 2019 మార్చి 31 నాటికి (ఆ తర్వాతి వివరాలు ఇంకా ప్రభుత్వం విడుదల చేయలేదు) రిజిస్టర్ అయిన వాహనాలలో ద్విచక్ర వాహనాలు 74 శాతం, కార్లు, జీపులు, టాక్సీలు కలిపి 12.99 శాతం. బస్సులు 0.69 శాతం. అంటే విడుదల అవుతున్న కాలుష్యంలో బస్సుల వాటా నామమాత్రం. 2019 నాటికి దేశం మొత్తంలో 10 లక్షల 47 వేల బస్సులుండగా అందులో ఆర్.టి.సి బస్సులు కేవలం 1,35,847. ఆర్.టి.సి. బస్సులు అతి తక్కువ కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ గణాంకాలు. కేవలం 0.69 శాతంగా ఉన్న బస్సుల కాలుష్యం గురించి అంత హడావుడి ఎందుకు?

వాహన కాలుష్యంలో సింహ భాగం ద్విచక్ర వాహనాలు, కార్లు, జీపులు తదితరాల నుండి విడుదల అవుతున్నది. దీన్ని నియంత్రించడం సమస్యకు సరైన పరిష్కారం. ఇది జరగాలంటే ప్రజా రవాణాను గణనీయంగా పెంచి వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించడం అత్యంత ఆవశ్యకం. కానీ ఆ దిశగా చేపడుతున్న చర్యలేవి?

ప్రపంచంలోని అత్యధిక దేశాలు వ్యక్తిగత వాహనాల వినియోగం (రోజువారీ అవసరాల కోసం) నియంత్రించి ప్రజా రవాణాను విస్తృతపరచి వినియోగించుకునేలా చట్టబద్ధంగా పలు చర్యలు చేబడుతు న్నాయి. లక్సమ్‌బర్గ్ దేశంలో ప్రజా రవాణా అందరికి పూర్తిగా ఉచితం. అమెరికాలో సైతం కొన్ని రాష్ట్రాలు, నగరాలలో ప్రజా రవాణా ఉచితం/ అతి తక్కువ. ప్రపంచం మొత్తంలో ఏ దేశంలో కూడా బస్సుల చార్జీలు నిర్వహణ ఖర్చులో 30-40 శాతానికి మించి వసూలు చేయరు. నిర్వహణ ఖర్చులో అత్యధిక భాగం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు వివిధ రూపాలలో సర్దుబాటు చేస్తాయి. ప్రపంచంలో ఎక్కడా ప్రజా రవాణాను లాభనష్టాల స్కేలుతో కొలవరు. కాలుష్య నివారణ గురించి మాట్లాడే ముందు ప్రజా రవాణాను విస్తృతపరచి, అందుబాటు ధరలతో అందరూ రోజువారీ అవసరాల కోసం వినియోగించుకునేలా చేయడం ప్రథమ కర్తవ్యంగా ఉండాలి.

ప్రపంచంలో అన్ని దేశాలలో లక్ష జనాభాకు 60 బస్సులున్నాయి. చైనాలో ప్రతి 1000 మందికి 6 బస్సులు ఉంటే భారత దేశంలో ప్రతి 10,000 మందికి కేవలం 4 బస్సులు మాత్రమే ఉన్నాయని, దేశంలో 90 శాతం మందికి సొంత వాహనాలు లేవని స్వయంగా రవాణా శాఖామాత్యులు నితిన్ గడ్కరీ చెప్పారు. ప్రజా రవాణా దేశంలో ఎంతగా విస్తరించాల్సిన అవసరం ఉందని మంత్రిగారి ప్రకటనే తెలియజేస్తున్నది. ఇక విద్యుత్ బస్సుల విషయానికి వస్తే వాటి ఖరీదు సుమారు రూ. 2 కోట్లు. అదే డీజిల్ ఇంజన్ లగ్జరీ బస్సు రూ. 40 లక్షలు. ఆర్డినరీ బస్సు అయితే రూ. 25 లక్షలు. ప్రస్తుతం భారత దేశానికి కావలసింది ప్రజల అవసరాలకు తగిన విధంగా బస్సులను పెంచడం. ఇటీవల కేంద్ర మంత్రివర్గం 10,000 విద్యుత్ బస్సులను 169 నగరాలు/పట్టణాలలో ప్రవేశ పెట్టాలని, అందుకు రూ. 20,000 కోట్లు కేంద్రం భరించాలని నిర్ణయించింది. ఇదే ఖర్చుతో 40,000 డీజిల్ బస్సులు కొనుగోలు చేయవచ్చు. ప్రత్యక్షంగాను పరోక్షంగాను లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. విద్యుత్ బస్సులలో ప్రధానమైనది బ్యాటరీ. ఇదే అత్యంత ఖరీదైనది. దీన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలి. ఛార్జింగ్ వంటి మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున సమకూర్చుకోవాలి. వీటిపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. మన దేశంలో కాశ్మీర్‌లో విద్యుత్ వాహనాల బ్యాటరీకి అవసరమైన లిథియం ఇటీవలే బయట పడింది. అందుచేత మన దేశం మరో పది సంవత్సరాలు వేచి చూడవచ్చు. ఈలోగా ఖనిజ సంపద, ఇతర మౌలిక సదుపాయాల కల్పన చేసుకోవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ బస్సులపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. ధరలు కూడా క్రమంగా తగ్గుతాయి. మనం ఇంతగా తొందరపడి ఒళ్ళు కాల్చుకోవడం అవసరమా?

కానీ ఇందుకు భిన్నంగా విద్యుత్ బస్సుల కోసం ఉరుకులు పరుగులు తీయడం వెనుక కారణం ఏమిటి? ఈ విద్యుత్ బస్సులను ప్రయివేటు వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయాలి. అందుకు వచ్చే సబ్సిడీ వారికే చెల్లించబడుతుంది. ప్రయివేటు వ్యక్తులే ఆర్.టి.సి ల ద్వారా బస్సులు నడపాలి. అందుకుగాను ఆర్.టి.సి లు వారికి డబ్బులు చెల్లించాలి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న బస్సులు ఇదే తరహాలో నడుస్తున్నాయి. వీటిపై టి.ఎస్ ఆర్.టి.సి.కి వచ్చే ఆదాయం కంటే ప్రయివేటు వారికి చెల్లించే మొత్తమే ఎక్కువ. దేశం మొత్తంలో విద్యుత్ బస్సుల కథ ఇదే. ఈ విధానం ఆర్.టి.సి.లకు గుదిబండ అయింది. కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఫేమ్ 1, 2019 నుండి ఫేమ్ 2 పథకాలను ప్రవేశపెట్టింది (ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్). ఫేమ్ 2 విధి విధానాలలోనే బస్సుల కొనుగోలు, నిర్వహణ, నడపడం వంటివి ప్రయివేటు వారే చేయాలనే షరతు కేంద్రం విధించింది. దీనికి జి.సి.సి. (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు) అని పేరు పెట్టింది. అంటే ఖర్చులు, లాభాలు కలుపుకొని నిర్ణయించడం. ఇదే విద్యుత్ బస్సుల కథలోని అసలు రహస్యం. ప్రజల సొమ్మును కొంతమంది వ్యక్తులకు కట్టబెట్టడం, ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమే పరమావధి.

దీని వెనుక మరో పెద్ద కుట్ర కూడా దాగి ఉంది. గ్లోబల్ వార్మింగ్ (పర్యావరణ పరిరక్షణ) పేర శిలాజ ఇంధనాల వాడకం గణనీయంగా తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వినియోగం పెంచాలని ప్రపంచ బ్యాంకు ఆదేశాలు. దానికే (జస్ట్ ట్రాన్సిషన్) అని పేరు పెట్టారు. ప్రపంచంలో అత్యధిక కాలుష్యం (27 శాతం) వెదజల్లుతున్న దేశం అమెరికా. ఆ తర్వాత 22 శాతం యూరోప్ దేశాలు, సౌత్ అండ్ సౌత్ ఈస్ట్ దేశాలు 9 శాతం మాత్రమే. అత్యధిక కాలుష్యాన్ని ప్రపంచంపైకి వదిలి ప్రజల జీవితాలను, వాతావరణాన్ని కలుషితం చేస్తున్న అమెరికా, యూరప్ దేశాలు ప్రధాన బాధ్యత వహించాలి. ఆ దేశాలు అందుకు సిద్ధంగా లేవు. కానీ అమెరికా జూనియర్ భాగస్వామిగా మారిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం నెత్తికెత్తుకొని దేశాన్ని నాశనం పట్టిస్తున్నది. భారత దేశ ఇంధన ఉత్పత్తిలో బొగ్గు 25 శాతం, శిలాజ ఇంధనాలు 44 శాతం. దేశంలో విద్యుత్ తయారీ ప్రధానంగా 78 శాతం థర్మల్ విద్యుత్. బొగ్గే ఇందుకు ప్రధానం. శిలాజ ఇంధనాలు వాటి అనుబంధ పరిశ్రమలలో 2 కోట్ల 15 లక్షల మంది పని చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం సింహ భాగాన ఉంది. పవన, సోలార్ లాంటి కొత్త విద్యుత్ ఉత్పాదన 96 శాతం ప్రైవేటు రంగానిది. ఇంతటి కీలకమైన ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రయివేటు వారికి ధారాదత్తం చేసేందుకు, కోట్లాది మందిని నిరుద్యోగ సైన్యంలోకి నెట్టేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అమెరికాకు లొంగి కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే మోడీ ప్రభుత్వ విద్యుత్ బస్సుల ఆలోచన. ఈ కుట్రలను అర్థం చేసుకోవాలి.

/ వ్యాసకర్త 'ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్' ప్రధాన కార్యదర్శి /

జనవాక్యం

చదువుకు తోడు ఆటలు

నేటి స్మార్ట్ చదువులకు క్రీడలు కూడా తోడైతేనే పిల్లల సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుందని తల్లిదండ్రులు, విద్యార్థులు తెలుసుకోవాలి. కానీ ర్యాంకుల వేటలో ఆ విషయాన్నే మరుస్తున్నారు. మన విద్యలో క్రీడలు ప్రధాన భాగం కావాలి. ఆటలు పిల్లల ముఖాల్లో సంతోష సుమాలు పూయించాలి. క్రీడా ప్రాంగణం చెమటతో తడిసి ముద్ద కావాలి. యువతలో నిస్సత్తువ తరిమివేయాలి. క్రీడాకారుడిగా పతకాల పంట పండించాలి. జాతీయ పతాక రెపరెపలను విశ్వవ్యాప్తం చేయాలి. నిర్వీర్య యువతలో క్రియాశీలతను జోడించుటకు ఆటపాటలు ఉపకరణాలుగా మారాలి. ఆటలు కూడా ఉద్యోగాలను పొందడానికి మార్గమని తెలుసుకోవాలి. నేటి యువ భారతం క్రీడా నైపుణ్య జ్ఞానంతో ధ్యాన్‌చంద్ వారసులుగా దేశ క్రీడా ప్రతిష్టను ఇనుమడింపజేయాలి. క్రీడలు కీర్తి తోరణాలు, ఆటలు అమూల్య ఆరోగ్య ప్రదాతలని రుజువు చేయాలి.

(నేడు జాతీయ క్రీడా దినోత్సవం)

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
సెల్ : 9949700037

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

అదానీ బిజినెస్ కోసమే గ్రీస్ పర్యటన

- మోడీ టూర్ అసలు ఉద్దేశం ఇదే!
- గ్రీక్ మీడియా వెల్లడి

న్యూఢిల్లీ : నలబై ఏళ్ల తరువాత తొలిసారి గ్రీస్‌లో భారత ప్రధాని పర్యటన అసలు ఉద్దేశం అదానీ బిజినెస్ విస్తరణేనని గ్రీక్ మీడియా కోడై కూసింది. దక్షిణాఫ్రికాలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగించుకుని ఒక రోజు పర్యటన నిమిత్తం గ్రీస్ వెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీ తన దృష్టంతా ఆశ్రిత పెట్టుబడిదారుడు అదానీకి మేలు చేకూర్చే ఓడ రేవులపైనే పెట్టారు. గ్రీస్ ప్రధానితో చర్చలు జరిపిన ఆయన ఇందుకు సంబంధించిన ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ప్రధానంగా గ్రీస్‌లోనే అతిపెద్ద ఓడరేవు అయిన పిరయస్‌పై అదానీ కన్ను పడిందని అక్కడి మీడియా తెలిపింది. యూరప్, ఆసియా, ఆఫ్రికాలను అనుసంధానిస్తూ, యూరోపియన్ యూనియన్‌కు భారత్ యొక్క గేట్‌వేగా ఏథెన్స్ వుంటుందని ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ, ఈ మొత్తం పర్యటనలో ఎక్కువగా లబ్ధి చేకూరింది గౌతమ్ అదానీకేనని బిజినెస్ డైలీ గ్రీస్ తన వార్తా కథనంలో వ్యాఖ్యానించింది. గ్రీక్ ఓడరేవుల్లో పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూపు తహతహలాడుతోందని ఆ పత్రిక పేర్కొంది. "గ్రీస్‌లోని ఓడరేవులను స్వాధీనపరుచుకోవడంపై భారత ప్రధాని అత్యంత ఆసక్తి చూపారని, అదానీ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేయడమే దీని ఉద్దేశం" అని ఆ వార్తా కథనం పేర్కొంది. గ్రీస్‌లోని ఓడరేవుల కోసం మోడీ ప్రత్యేక ఆసక్తి కనబరిచినట్లు గ్రీక్ సిటీ టైమ్స్ పేర్కొంది. ఈ ఏడాది వసంతంలో గ్రీస్‌లో నిర్వహించిన యూరోపియన్ మిలటరీ విన్యాసాల్లో భారత వైమానిక దళం పాల్గొంది.అలాగే సెప్టెంబరులో భారత వైమానిక దళం నిర్వహించే విన్యాసాల్లో మొదటిసారిగా గ్రీక్ యుద్ధ విమానాలు పాల్గొనబోతున్నాయి. మౌలిక వసతులు, నిర్మాణం, షిప్పింగ్, ఇంధనం, ఆహారం, ఔషధాలు, పర్యాటకం, దుస్తులు ఇలా పలు రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో ప్రధాని భేటీ అయ్యారు.

2న ఆదిత్య ఎల్1 ప్రయోగం

బెంగళూరు : సూర్యుడిపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను సెప్టెంబరు 2న ఉదయం 11:50 గంటలకు శ్రీహరికోట నుంచి ఇస్రో ప్రయోగించనుంది. ఈ విషయాన్ని ఇస్రో సోమవారం ట్వీట్ చేసింది. సూర్యుడిపై అధ్యయనం కోసం ఇస్రో నిర్వహిస్తున్న తొలి మిషన్ ఇదే. 'సూర్యుడిపై అధ్యయనం చేయడానికి మొదటి అంతరిక్ష ఆధారిత భారతీయ అబ్జర్వేటరీ ఆదిత్య ఎల్1 ప్రయోగం సెప్టెంబర్ 2న 11:50 గంటలకు షెడ్యూల్ చేయబడింది' అని ఇస్రో తెలిపింది. భూమికి 1.5 మిలియన్ల కిలో మీటర్ల దూరంలో ఉన్న భూమి-సూర్యుడి వ్యవస్థ యొక్క లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్1) కక్ష్యలో దీనిని ప్రవేశపెట్టనున్నారు. ఈ వ్యామనౌక ఎల్1 వద్దకు చేరుకోవడానికి 120 కంటే ఎక్కువ రోజులు పడుతుందని అంచనా వేస్తున్నారు. ఆదిత్య ఎల్ 1 మొత్తం ఏడు పేలోడ్లను తీసుకుని వెళుతుంది. ఈ పేలోడ్లు సూర్యుడి నుంచి ప్రసరించే అత్యంత శక్తివంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేస్తాయి. అలాగే సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి కూడా శోధిస్తాయి.

Piramal

పిరమాల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

(గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి భవనం, పిరామల్ అగస్త్య కార్పోరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000శాఖా కార్యాలయం: డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

పిరామల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్‌ఎఫ్‌ఎల్‌గా పేర్కొనబడినది) యొక్క ఆధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2022 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే', "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న క్రింది సంతకందారుచే ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (26.08.2023)
లోన్ కోడ్ నం.: 06600002487 రాజమండ్రి (శాఖ), బోసుబాబు పలభల్ల (రుణగ్రహీత), దయారాణి పల్లబల్ల (సహ రుణగ్రహీత1)	తేది : 20-02-2023, రూ.14,83,425/- (పద్నాలుగు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)	ఉన్న ఆస్తి విస్తీర్ణం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ : ఫ్లాట్ నం.151, హైవే సిటీ ఫేస్-2, వేంపాడు గ్రామం, కక్కిరప్పాడు జిపి, ఎన్‌హెచ్-5, ఏలూరు, రామచంద్రా కాలేజి ఎదురు, ఏలూరు కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520008.	రూ.13,70,000/- (పదమూడు లక్షల డెభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,37,000/- (ఒక లక్షా ముప్పై ఏడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 20,33,561/- (ఇరవై లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల అరవై ఒక రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 10600001221 గుంటూరు (శాఖ), యోగేష్ కుమార్ అవస్థి (రుణగ్రహీత), విజయ్ కుమార్ అవస్థి (సహ రుణగ్రహీత1)	తేది : 24-03-2023, రూ.15,13,842/- (పదిహేను లక్షల పదమూడు వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)	ఉన్న ఆస్తి విస్తీర్ణం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ : ఆస్తి మూల్యాంకనం నం.160839, డో.నం.23/1, గాయత్రి నగర్, 1వ లైన్, భవాని టవర్స్ వద్ద, భానుప్రసాద్ కాలనీ వద్ద, లాల్‌పురం రోడ్డు, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001.	రూ.14,90,000/- (పద్నాలుగు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,49,000/- (ఒక లక్షా నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	రూ. 23,57,804/- (ఇరవై మూడు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.02400006514, విజయవాడ (శాఖ), రమణ తిరుమలకొండ (రుణగ్రహీత), వినోష్ తిరుమలకొండ (సహ రుణగ్రహీత1) పద్దె వెంకన్న తిరుమలకొండ (సహ రుణగ్రహీత 2)	తేది : 24-04-2023, రూ.25,87,338/- (ఇరవై ఐదు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)	ఉన్న ఆస్తి విస్తీర్ణం మొత్తం ముక్క మరియు పార్సిల్ : ఎస్‌ఎఫ్-3, రెండవ అంతస్తు, సంధ్యా రెసిడెన్సీ 3, కమలమ్మ బజార్, మురళీ నగర్, కానూరు, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108.	రూ.26,30,000/- (ఇరవై ఆరు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,63,000/- (రెండు లక్షల అరవై మూడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 36,55,252/- (ముప్పై ఆరు లక్షల యాభై ఐదు వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం. 02400006910, విజయవాడ (శాఖ), సురేష్ సుందరదాసు (రుణగ్రహీత), సుజాత సుందరదాసు (సహ రుణగ్రహీత 1)	తేది: 02-03-2023, రూ.40,32,689/- (నలభై లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	ఉన్న ఆస్తి విస్తీర్ణం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్: డో.నం.20-28/1, రమ్య అపార్ట్‌మెంట్ రోడ్డు, పశ్చిమ ఇబ్రహీంపట్నం, రమ్య అపార్ట్‌మెంట్ వద్ద, కృష్ణ ఇబ్రహీంపట్నం, విజయవాడ కృష్ణ ఆంధ్రప్రదేశ్-521456.	రూ.44,70,000/- (ముప్పై లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే)	రూ. 4,47,000/- (మూడు లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే)	రూ. 59,62,246/- (యాభై తొమ్మిది లక్షల అరవై రెండు వేల రెండు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.02400006506, విజయవాడ (శాఖ), లావణ్య సిరిగనగారి (రుణగ్రహీత), రామేశ్వర్ రెడ్డి సిరిగనగారి (సహ రుణగ్రహీత 1)	తేది: 24-04-2023, రూ.32,27,230/- (ముప్పై రెండు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే)	ఉన్న ఆస్తి విస్తీర్ణం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్: ఎ-బ్లాక్, ఫ్లాట్ నం.213, ఒకటవ అంతస్తు, సన్‌ఫ్లోవెర్ స్ప్లెండర్ సిటీ, సన్‌ఫ్లవర్ కాలనీ ప్రక్కన, మరియు చల్లపల్లి స్కూల్, కృష్ణ, చల్లపల్లి, కృష్ణ-520010.	రూ.21,50,000/- (ఇరవై ఒక లక్షా యాభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,15,000/- (రెండు లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే)	రూ. 53,20,576/- (యాభై మూడు లక్షల ఇరవై వేల ఐదు వందల డెభై ఆరు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది: 30.09.2023, ఉ॥11.00గం.ల నుండి మ॥2.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 29.09.2023, సా॥ 4.00గం.లకు ముందు. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి అందించిన లింక్ www.piramalfinance.com/e-Auction.html చూడండి లేదా మా ఇ మెయిల్ piramal.auction@piramal.com ని చూడండి.
రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు సర్ఫేసీ యాక్ట్ క్రింద 30 రోజుల చట్టబద్ధమైన అమ్మకం నోటీసు
పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారులు సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్న మొత్తం మొత్తాన్ని వేలం తేదీకి ముందు తేదీ వరకు వచ్చిన వడ్డీతో పూర్తిగా చెల్లించాలని గమనించారు, విఫలమైతే, ఏ ఆస్తిని వేలం /అమ్మకం ద్వారా రుణగ్రహీత/హామీదారుల నుండి వడ్డీ మరియు ఖర్చుతో బకాయిలు ఏదైనా రికవరీ చేయబడుతుంది.
తేది: 29.08.2023 ప్రదేశం: విజయవాడ సం/- (అధీకృత అధికారి), పిరామల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఇండియా ఫోరమ్‌లోకి మరికొన్ని పార్టీలు..!

- గురు, శుక్రవారాల్లో ముంబయిలో భేటీ
- సోనియా గాంధీ హాజరు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా 26 ప్రతిపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా ఫోరమ్ మూడో విడత భేటీ ఈ నెల 31, సెప్టెంబర్ 1న (గురు, శుక్రవారం)ముంబాయిలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు దీనిలో చేరబోతున్నాయంటూ అటు జేడీయూ, ఇటు కాంగ్రెస్ బహిరంగంగానే ప్రకటించడంతో ఏయే పార్టీలు ముంబయి భేటీలో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి, ఎవరెవరితో కూటమి నేతలు సంప్రదింపులు సాగిస్తున్నారన్న చర్చ జరుగుతున్నది. పంజాబ్‌లోని శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఏడీ) సహా మొత్తం ఎనిమిది ప్రాంతీయ పార్టీలు ఇండియా ఫోరమ్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆయా పార్టీల సమాచారం. నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూతో శిరోమణి అకాలీదళ్ (సాద్) సంప్రదింపులు సాగిస్తున్నదని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం పలు రాజకీయ పార్టీలతో చర్చలు సాగిస్తున్నట్టు తెలుస్తున్నది. కొత్త భాగస్వాములను చేర్చుకోవడంపై రాహుల్ గాంధీతో ప్రాథమిక చర్చలు జరిగినట్టు సమాచారం.

ముంబయి ఎజెండా..

ఇండియా ఫోరమ్ ముంబయి సమావేశంలో పలు అంశాలపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోనున్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశంలో చిహ్నం (లోగో), రాష్ట్రాల వారీగా ఎన్నికల సర్దుబాట్లు, పొత్తులు, అవగాహనలు సహా పలు వ్యూహాత్మక, కీలక అంశాల మీద అవగాహనకు రానున్నాయి. ఈ వేదిక సమన్వయ కమిటీ నియామకం, కన్వీనర్ ఎన్నిక కూడా జరగనుంది. ఆయా పార్టీలకు చెందిన అగ్రనేతలు దేశంలోని వివిధ ప్రధాన ప్రాంతాల్లో సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించడంపై కూడా సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. 11 మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి, గాంధీ జయంతి (అక్టోబర్ 2) తరువాత దేశవ్యాప్తంగా సంయుక్త ప్రతిపక్ష పార్టీల ర్యాలీలను గణనీయంగా నిర్వహించనున్నారు.

కన్వీనర్ ఎవరు?

ముంబాయి సమావేశంలో 'ఇండియా' ఫోరమ్ కన్వీనర్‌గా ఎవరిని ఎంపిక చేస్తారన్న అంశంపై కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కన్వీనర్ బాధ్యత జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు అప్పగించే అవకాశాలున్నాయని బలంగా వినిపిస్తుండగా, తాను ఏ పదవి కోరుకోవడం లేదని నితీష్ సోమవారం ప్రకటించారు. వేరే నేతకు ఆ బాధ్యత అప్పగించాలని కూడా సూచించారు. 'ఇండియా' ఫోరమ్ భవిష్యత్ వ్యూహంపై చర్చించేందుకే తామంతా ముంబయిలో సమావేశమవుతున్నట్టు చెప్పారు.

కాశ్మీర్ అధ్యాపకుడిని ఎందుకు సస్పెండ్ చేశారు?

- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో వాదనలు విన్పించిన ఓ అధ్యాపకుడిని జమ్మూకాశ్మీర్ విద్యా శాఖ సస్పెండ్ చేయడాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అధ్యాపకుడ్ని ఎందుకు సస్పెండ్ చేయాల్సి వచ్చిందో చెప్పాలని కేంద్రాన్ని నిలదీసింది. జమ్మూకాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హోదాను రద్దు చేస్తూ దాఖలైన పిటిషన్లకు సంబంధించి రాజకీయ శాస్త్ర సీనియర్ లెక్చరర్ అయిన జహూర్ అహ్మద్ భట్ స్వయంగా సుప్రీంకోర్టుకు హాజరై వాదనలు వినిపించారు. ఇది జరిగిన నాలుగు రోజులకే భట్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలలో భట్‌ను 'అపరాధి అయిన అధికారి'గా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి అలోక్ కుమార్ అభివర్ణించారు. భట్ సర్వీసు నిబంధనలను ఉల్లంఘించారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుపై దాఖలైన పిటిషన్లపై విచారణను ప్రారంభించిన సందర్భంగా సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్‌లు భట్ సస్పెన్షన్ ఉత్తర్వులను కోర్టు దృష్టికి తెచ్చారు. సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు భట్ రెండు రోజులు సెలవు తీసుకున్నారని, ఆయన తిరిగి రాగానే సస్పెండ్ చేశారని సిబల్ తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తే తప్పేంటని, అసలు ఏం జరుగుతోందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిని, తుషార్ మెహతాను ప్రశ్నించారు.

మతోన్మాదుల నీచమైన మనస్తత్వమే ముజఫర్ నగర్ ఉదంతం

- ఏడేళ్ల ముస్లిం విద్యార్థిపై తోటి విద్యార్థులను ఉసిగొల్పిన టీచర్ దాష్టీకంపై పినరయి విజయన్

తిరువనంతపురం : మతోన్మాద నీచ మనస్తత్వానికి నిదర్శనమే ముజఫర్‌నగర్ దారుణమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. యుపిలోని ముజఫర్ నగర్‌లో ముస్లిం విద్యార్థిపైకి తన సహచర విద్యార్థులతో కొట్టించిన ఆ టీచర్ మతతత్వ విషాన్ని ఎంతగా తలకెక్కించుకున్నారో తెలుస్తున్నదని విజయన్ పేర్కొన్నారు. వివక్ష, ఫాసిజం మనిషిలోని ప్రేమ, కరుణ లక్షణాలను చివరి బొట్టువరకు పీల్చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో విజయన్ ఒక పోస్టు పెట్టారు. మతం కారణంగా ఏడేళ్ళ పిల్లాడిని తాను శిక్షించాలనుకోవడమే కాకుండా ఇతర మతాలకు చెందిన క్లాస్‌మేట్స్‌తో ఆ శిక్షను టీచర్ అమలు చేయించారని అన్నారు. ముజఫర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటన ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మతోన్మాద శక్తులు భారత్‌ను విద్వేషానికి నిలయంగా మార్చాలన్న పన్నాగంలో భాగంగానే దీనిని చూడాలని ఆయన అన్నారు. హర్యానా, మణిపూర్, యుపిల నుండి వస్తున్న వార్తలు దీన్నే ధృవీకరిస్తున్నాయని అన్నారు. మైనారిటీలను, దళితులను అమానుషంగా హింసించడానికి సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోందన్నారు. మృగాల కన్నా అధ్వానమైన సామాజిక స్థితిలోకి వారిని నెడుతోందని అన్నారు. వారి ప్రమాదకరమైన మతోన్మాద ప్రచారం ఒక వ్యక్తిని ఎలా రాక్షసంగా మార్చుతుందో ఈ ఉదంతం తెలియజేస్తోందన్నారు. మతోన్మాదుల విద్వేషపు ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన ఆవశ్యకతను ముజఫర్ నగర్ ఘటన ముందుకు తెచ్చిందని, ప్రజాతంత్ర, లౌకికవాదులంతా కలసి ఈ మతోన్మాదాన్ని తుదముట్టించాలని విజయన్ పిలుపునిచ్చారు.

ఆ వీడియో విడుదల చేసినందుకు జర్నలిస్ట్‌పై కేసు

ముజఫర్‌నగర్ : ఉత్తరప్రదేశ్‌లో ఒక ముస్లిం బాలుడిని సహచర విద్యార్థులతో టీచర్ సుమారు గంట సమయం పాటు చెంపదెబ్బలు కొట్టించిన ఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తు ఉండటంతో ఆ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంది. బిజెపి చేస్తున్న విద్వేష ప్రచారం నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసిందనుకు అల్ట్ న్యూస్ కో ఫౌండర్ మహమ్మద్ జుబైర్‌పై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. జువైనల్ జస్టిస్(పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015లో సెక్షన్ 74 కింద కేసు నమోదు చేసినట్లు ముజఫర్‌నగర్ జిల్లా సీనియర్ ఎస్‌పి సంజీవ్ సుమన్ తెలిపారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేయడం ద్వారా బాలుడి గుర్తింపును వెల్లడించారని విష్ణుదత్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేశారు. అయితే ఈ వీడియోను జుబైర్‌తో పాటు అనేక మంది ఇతర జర్నలిస్టులు, సాధారణ పౌరులు కూడా సోషల్ మీడియాలో విడుదల చేయడం, షేర్ చేయడం చేశారు. అయితే జుబైర్‌పైనే పోలీసులు కేసు నమోదు చేయడం ఏమిటని అనేక మంది యుపి పోలీసుల్ని ప్రశ్నిస్తున్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)CIN : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల యొక్క పేరు	సెక్షన్ 13(2) యొక్క నోటీసు తేది	సెక్షన్ 13(2) యొక్క నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి యొక్క చిరునామా
1	26963798 & 33701708	ఆస్తి పై రుణం	1. అడ్డగళ్ల సదాశివరావు, 2. అడ్డగళ్ల పార్వతి కిరాణా షాప్, 3. అడ్డగళ్ల సదాశివరావు (లేట్ అడ్డగళ్ల పార్వతి యొక్క చట్టపరమైన వారసులుగా అందుబాటులో ఉన్నారు)	05.07.2023	INR 15,39,622.59/-	ఆంధ్రప్రదేశ్-522009, గుంటూరు జిల్లా, చిన్నపలకలూరు గ్రామం, దాసుపాలెం గ్రామ కంఠం, మల్లవరం పంచాయతీ ఏరియా, పెద్దపలకలూరు శివారు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.313 మరియు డో.నం.3-37, కవరింగ్ విస్తీర్ణం 105 చ.గ.లు. హద్దులు : తూర్పు: గల్లీ బజార్, 53.7 అ.లు., పడమర: చటరసుపల్లి వెంకటేశ్వర్లు ఆస్తి కి చెందిన గోడ, ఉత్తరం: 16.8 అ.లు. పంచాయతీ రోడ్డు 54.3 అ.లు., దక్షిణం: చటార్సుపల్లి వెంకటేశ్వర్లు కి చెందిన ఆస్తి గోడ. ఈ సరిహద్దుల ఆర్.సి.సి. రూఫ్ దాబా ఇంటి కవరింగ్ విస్తీర్ణం 105 చ.గ.లు. లేదా 87.79 చ.మీ.లు. తో అన్నీ దానిపై ఇప్పటికే ఉన్న నిర్మాణాలు.
2	36470636	ఆస్తి పై రుణం	1. గద్దం నాగరాజు, 2. గద్దం దేవయ్య	24.05.2023	INR 7,07,593.23/-	ఆంధ్రప్రదేశ్-522234, గుంటూరు జిల్లా, యడలపాడు, యడలపాడు, మైదవోలు శివారు, లింగారావు పాలెం వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ సైట్‌తో డో.నం.1/111, డో.నం.76/బి1ఎ, తో మెయిన్ డాక్.నం.3787/2011 అనగా.., విస్తీర్ణం 277 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు: బండారు శ్రీనివాసరావు ఆస్తి- ఈ వైపు-45', పడమర: 25 లింకుల వెడల్పు బజార్- ఈ వైపు-45', ఉత్తరం : మకినేని కృష్ణ మూర్తి ఆస్తి- ఈ వైపు 132', దక్షిణం: కట్ట బ్రంహయ్య ఆస్తి- ఈ వైపు 132'
3	43522483	ఆస్తి పై రుణం	1. పల్లపోతు సువర్చల (లేట్ పల్లపోతు గౌరీ శంకర్ యొక్క చట్టపరమైన వారసులుగా ఉన్నారు) 2. పల్లపోతు సువర్చల	05.07.2023	INR 22,50,689.53/-	ఆంధ్రప్రదేశ్-522002, గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఓ పరిధి మరియు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏటుకూరు రోడ్డు లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ టి.ఎస్.నం.691, 692, 693, 694, 695, డో.నం.19-8-30 కొలిచే 14640 చ.గ.లు. లేదా 12241 చ.మీ.లు., బృందావన్ ఎన్‌క్లేవ్ బయటకు "జాస్మిన్ సౌత్ బ్లాక్" లో ఉన్న ఫ్లాట్ నం.402, 4వ అంతస్తు కొలిచే 50 చ.గ.లు. అనగా.. 41.80 చ.మీ.లు. మరియు హద్దులు : తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.
4	68217957	ఆస్తి పై రుణం	1. రాజా జిడ్డు, 2. జిడ్డు ప్రియాంక	21.09.2022	INR 13,98,663.05/-	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా, నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ [illegible]

మీకు తెలియజేయునది [illegible] ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ [illegible] SARFAESI [illegible] సెక్షన్ 14 [illegible] సెక్షన్ 13(4) [illegible]
తేదీ: 29.08.2023
ప్రదేశం: గుంటూరు
సం/-అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)

ఫ్రెంచ్ కమ్యూనిస్టు పత్రిక 'ఎల్ హ్యూమనైట్' కార్యాలయంలో చోరీ

పారిస్: ఫ్రెంచ్ కమ్యూనిస్టు వార్తా పత్రిక 'ఎల్ హ్యూమనైట్' కార్యాలయంలో ఇటీవల దొంగలు పడి దాదాపు సమాచార సాంకేతిక పరికరరాలన్నిటినీ ఎత్తుకుపోయారు. 120 ఏళ్ల చరిత్ర కలిగిన పత్రిక ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించేందుకు అధునాతనమైన ఐటి పరికరాలను ఫ్రాన్స్, ఇతర దేశాల నుంచి వచ్చిన సంఘీభావ నిధుల సహకారంతో సమకూర్చుకుంది. పత్రిక ప్రతి యేటా నిర్వహించే భారీ సాంస్కృతిక ఉత్సవాల కోసం సన్నాహాలు చేసుకుంటున్న తరుణంలో ఈ చోరీ జరిగింది. అగంతకులు కార్మిక యూనిఫారమ్ ధరించి, అయిదు అంతస్తుల భవనంలో మొదటి అంతస్తులోని కిటికీని పగల గొట్టి లోపలికి ప్రవేశించి వీడియో ప్రొడక్షన్ యూనిట్, టెలికాన్ఫరెన్సింగ్ పరికరాలు, సెల్‌ఫోన్లు, ఇతర సాధనాలతోబాటు 50 కంప్యూటర్లను ఎత్తుకెళ్లినట్లు పత్రిక డైరక్టర్ ఫాబియన్ గే చెప్పారు. దీని వల్ల ఒక రోజు ప్రచురణ ఆగిపోయింది. రోజూ లక్ష కాపీలను ప్రచురించే పత్రిక ఇన్సూరెన్స్‌ను క్లెయిమ్ చేసినప్పటికీ, అది రావడానికి సంవత్సరాలు పడుతుంది. ఈ లోగా తక్షణ ఖర్చులకు కూడా నగదు కొరత వుండడంతో అంతర్జాతీయ సంఘీభావ నిధి కోసం అప్పీలు చేసింది. దీనిని దొంగతనంగానే చూడరాదు, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి ఫాబ్రియాన్ రస్సెల్ వ్యాఖ్యానించారు.

4 నుంచి ఫ్రాన్స్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో బురఖాలపై నిషేధం

పారిస్ : ముస్లిం మహిళలు బురఖాపై ఫ్రాన్స్‌లోని మాక్రాన్ ప్రభుత్వం నిషేధం విధించింది. ఒకప్పటి ఫ్రెంచ్ వలసకాలనీ నైగర్‌లో తన తొత్తు ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం అధికారం చేజిక్కించుకోవడం, ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ దిగజారుతుండడం, కార్మికులు పెద్దయెత్తున సమ్మెలకు దిగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు మాక్రాన్ ప్రభుత్వం ఈ బురఖా అంశాన్ని తెరపైకి తెచ్చిందని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నిషేధం వర్తింప చేయాలని భావిస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి గాబ్రియెల్ అట్టల్ ప్రకటించారు. సెప్టెంబరు 4 నుండి కొత్తగా విద్యా సంవత్సరం ఆరంభమవుతుండడంతో అప్పటి నుండే ఈ నిషేధం కూడా అమల్లోకి వస్తుందన్నారు. తరగతి గదిలో ఏ విధమైన మత చిహ్నాలు ఉండరాదన్న ఉద్దేశంతోనే దీనిని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. మితవాద పార్టీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వం మైనార్టీ ముస్లింలను టార్గెట్‌గా చేసుకుంటోందని వామపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

బడా అమెరికన్ కార్ల కంపెనీల్లో సమ్మెకు సన్నద్ధం

- 97శాతం మంది యునైటెడ్ ఆటో వర్కర్స్ సభ్యుల ఓటు

వాషింగ్టన్ : సెప్టెంబరు 14కల్లా కొత్త కాంట్రాక్టుపై ఒప్పందం కుదరని పక్షంలో అమెరికాకు చెందిన మూడు బడా కార్ల తయారీ సంస్థలకు వ్యతిరేకంగా సమ్మె కార్యాచరణ చేపట్టేందుకు యునైటెడ్ ఆటో వర్కర్స్ (యుఎడబ్ల్యు) సభ్యులు నిర్ణయించారు. జనరల్ మోటార్స్, స్టెలాంటిస్ (పూర్వపు క్రిస్లర్), ఫోర్డ్ కంపెనీల్లో పనిచేసే 97శాతం మంది సభ్యులు సమ్మెలకు, వాకౌట్‌లకు అనుకూలంగా ఓటు వేశారని యూనియన్ ప్రకటించింది. కార్మిక శక్తి అంతా సమైక్యంగా వుందని దీన్ని బట్టి స్పష్టమవుతోందని యుఎడబ్ల్యు అధ్యక్షుడు షాన్ ఫెయిన్ చెప్పారు. కాంట్రాక్టు పొడిగింపులకు యూనియన్ అంగీకరించబోదని ఫెయిన్ స్పష్టం చేశారు. కొత్త కాంట్రాక్టు కావాల్సిందేనన్నారు. ఒక ఒప్పందం కోసం ఒక నమూనాను నిర్ణయించడానికి లక్షిత కంపెనీని యూనియన్ ఎంపిక చేయబోదని చెప్పారు. "మాకు అవసరమైనవన్నీ సాధించడం కూడా మాకు సాధ్యం కాదు." అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఈ కంపెనీలు అంకిత భావంతో తమ డిమాండ్ల పట్ల సీరియస్‌గా ఆలోచించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నాలుగేళ్ల కాలంలో 46శాతం వేతనాలు పెరగాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది. 40గంటల వేతనానికి 32గంటల వారం -పని దినాలుగా వుండాలని, రిటైరైన వారికి పెన్షన్లు, ఆరోగ్య సంరక్షణ వంటి వాటిని నిర్వచించాలని, అలాగే రిటైరైన వారి ప్రయోజనాలు పెంచాలని, ప్లాంట్ మూసివేతలపై సమ్మె చేసే హక్కు కావాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

ఉద్యోగాలు, న్యాయం కోసం అమెరికాలో భారీ మార్చ్

సోమవారం వాషింగ్టన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వాషింగ్టన్ : అమెరికాలో వర్ణ వివక్షకు వ్యతిరేకంగా 1963లో డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ వాషింగ్టన్‌లోని లింకన్ మెమోరియల్ వద్ద నిర్వహించిన బ్రహ్మాండమైన మార్చ్‌కు 60 ఏళ్లు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు మరో భారీ మార్చ్ నిర్వహించారు. 'జాబ్స్, జస్టిస్' నినాదంతో లూథర్ కింగ్ వారసులకు చెందిన డ్రమ్ మేజర్ ఇనిస్టిట్యూట్, నేషనల్ యాక్షన్ నెట్‌వర్కు ఇచ్చిన పిలుపు మేరకు వేలాది మంది కార్మికులు, హక్కుల కార్యకర్తలు, ప్రజాతంత్రవాదులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ కూడా ఇందులో పాలుపంచుకుంది. ఓటింగ్ హక్కును కాలరాయడం, జాత్యహంకార పోలీసుల దురాగతాలు పెరిగిపోతుండడం, బ్యాంకులు రెడ్‌లైన్స్‌ను యథేచ్ఛగా ఉల్లంఘించడం, మెడికల్ కేర్‌లో అసమాతలు, సంపద సృష్టిలో, ఆర్థిక సుస్థిరతలో అమెరికన్ నల్లజాతీయులకు పూర్తి భాగస్వామ్యం లేకుండా పరిమితులు విధించడం ఇప్పటికీ కొనసాగుతున్నందున 'జాబ్స్, జస్టిస్' నినాదాన్ని తీసుకోవాల్సి వచ్చిందని కమ్యూనిస్టు పార్టీ నేత జోయ్ సిమ్స్ వివరించారు. 2008లో ఆర్థిక మాంద్యం తలెత్తినప్పుడు, కోవిడ్ మహమ్మారి విజృంభించినప్పుడు అమెరికా ప్రభుత్వం ప్రకటించిన బెయిలవుట్లు, ప్యాకేజీల్లో చాలా వరకు వ్యాపారవర్గాలకు, బడా కార్పొరేట్ బ్యాంకులకే వెళ్లాయన్నారు.

కమిటీ నివేదికను పరిశీలించాలి

- ఎపిలో ఆన్‌లైన్ రమ్మీ నిషేధంపై హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఆన్‌లైన్ రమ్మీకి సంబంధించి ఏర్పాటు చేసి కమిటీ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆన్‌లైన్ రమ్మీపై నిషేధం వద్దంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశాలు మధ్యంతర ఉత్తర్వులుగా పరిగణించాలని పేర్కొంది. ఆన్‌లైన్ రమ్మీ గేమా? లేదా అదృష్టమా అని నిర్ధారించడానికి హైకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక అందిన తర్వాత అన్ని అంశాలు పరిశీలించాలని హైకోర్టుకు సూచించింది. కేంద్రం నిబంధనలు కూడా పరిగణించాలని పేర్కొంది.

పబ్లిక్ నోటీసు

ICICI Bank

శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులుగా (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడనందున అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడింది.

క్ర. సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేర్లు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన అసెట్స్ సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేదీ
1.	సంకులు రాజేంద్ర ప్రసాద్/సంకులు సత్యవతి/ప్లాట్ నం.31 బి వెంకటప్పయ్య కాలనీ [illegible] సికింద్రాబాద్ సికింద్రాబాద్-500010/ LBBLR00000937442	(ఎ) ఆస్తి షెడ్యూల్ : కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ పంచాయతీ పరిధిలోని పోరంకి గ్రామం, పోరంకి [illegible] ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ [illegible] (బి) ఆస్తి షెడ్యూల్ : [illegible]	06/07/2023 Rs. 2,51,759.00/-	11/06/2022

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం దశలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి మొత్తాన్ని చెల్లించాలని సూచించడమైనది. [illegible] సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13 (4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేదీ: 29 ఆగస్టు, 2023
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
సెక్యూర్డ్ క్రెడిటార్

మీకోసం

తేనె ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే.. అందులో రెండు, మూడు లవంగాలు వెయ్యాలి.

జీవన సౌరభం

సాధించాలన్న ఆలోచన మనసులో ఉన్నంత కాలం ఎన్ని అడ్డంకులు ఎదురైనా విజయాన్ని ఆపలేవు.

చదువు

జహంగీర్ రాళ్లు కొడుతూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు .అతనికి రజియా, సమీనా ఇద్దరు కవల పిల్లలు. పిల్లలు చదువులో ఎప్పుడూ ముందుండేవారు. బిడ్డలను గొప్పవాళ్ళని చేయాలని లక్ష్యంతో జహంగీర్, రాత్రింబగళ్లు కష్టపడేవాడు. నాన్న కలను సాకారం చేయడానికి అక్క చెల్లెలు కూడా కష్టపడి చదివేవారు. 10వ తరగతిలో జిల్లాలోనే ప్రథమ స్థానం పొందారు. విద్యార్థులను అభినందించేందుకు వచ్చిన కలెక్టర్ వీరి కుటుంబ పరిస్థితి తెలుసుకుని ఉన్నత చదువులకు అవసరమయ్యే ఖర్చులన్నీ తానే భరిస్తానని అన్నారు. అలాగే తోడ్పడ్డారు.

కలెక్టర్ ప్రోత్సాహంతో అక్కచెల్లెళ్ళు గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. బిడ్డల ఎదుగుదల చూసిన జహంగీర్ ఆనందంతో కన్నీరు కార్చాడు. తల్లిదండ్రుల కష్టం తెలిసిన బిడ్డలని ఊరి వారంతా అక్కాచెల్లెళ్లను ప్రశంసలతో ముంచెత్తారు. చదువు ద్వారా మంచి స్థితిని సాధించవచ్చునని ఆ అక్కాచెల్లెళ్లు నిరూపించారు.

- యాడవరం చంద్రకాంత్ గౌడ్,
94417 62105.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన చుక్కలను వరుసగా కలపండి. అందమైన చేప బొమ్మలు వస్తాయి. ట్రై చేయండి మరి!

నేను గీసిన బొమ్మ

దేవులపల్లి శ్రీ వర్ష,
నంగునూర్,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మేం పిల్లలం..
మాలో ప్రేమ ఉంది, ద్వేషం లేదు..

కుల, మతాల అడ్డుగోడలు చెరిపేస్తూ.. చెయ్యి చెయ్యి కలుపుకుని, భుజం భుజం రాసుకుంటూ తిరిగే బాల్యం వారిది. ప్రేమ, ఆప్యాయతల కలబోతతో, కల్మషం లేని నవ్వులతో తిరుగాడే పసివారు వారు. ఆ పసిహృదయాల్లో ఉన్న అసమానతలను, అపోహలను పారదోలుతూ, పిల్లల మధ్య స్నేహం, సౌభ్రాతృత్వం, సామరస్యం వెల్లివిరిసేలా చేసే బాధ్యత ఉపాధ్యాయులది. కానీ, ఇటీవల ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో జరిగిన దారుణం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. వైరల్ అయిన వీడియో ప్రకారం ... మతం పేరుతో ఓ ముస్లిం పిల్లవాడి గుణగుణాలు బేరీజువేసి, క్రమశిక్షణ పేరుతో తోటి హిందూ పిల్లలతో చెంపలు పగలగొట్టించారు స్కూలు ఉపాధ్యాయిని. ఆ సమయంలో ఆమె పలికిన ప్రతి మాట మతోన్మాదాన్ని నరనరాన ఒంటబట్టించుకున్న ఓ వర్గానికి వీనులవిందుగా ఉంటే, కాళ్లకింద భూమి కంపించినట్లు మరో వర్గం వణికిపోయింది. అందుకే పిల్లల మధ్య అంతరాలు చెరిపేందుకు వారి మధ్య సయోధ్య నెరిపేందుకు వారు ఆగమేఘాల మీద ముజఫర్ నగర్ చేరుకున్నారు.

ఘటన జరిగిన రోజు నుండి ఇంతటి అమానుషానికి ఆ పసి హృదయాలు ఎంతలా తల్లడిల్లాయో.. దెబ్బలు తిన్న పిల్లవాడికి ఒక రకం భావోద్వేగం ఉంటే దెబ్బలు కొట్టిన పిల్లలు తమ స్నేహితుణ్ని కొట్టామని ఎంతలా మదనపడ్డారో.. ఈ ఘటన తాలుకూ చేదు అనుభవాలకు ఎందరో కలత చెందారు. అటువంటి వారిలో ఒకరైన రైతు సంఘం నాయకుడు రాకేష్ తికాయత్ ఒక అడుగు ముందుకేసి, ఆ పిల్లల ఇంటికి వెళ్లారు. అప్పుడు అక్కడ.. చోటుచేసుకున్న ఉదంతం చూసి ఇప్పుడు ఎన్నో హృదయాలు తేలికపడ్డాయి.

మతం అడ్డుగోడలు, అవి సృష్టించే మారణహోమాలు తెలియని ఆ పిల్లలతో వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడారు పెద్దలు. చెంపదెబ్బలతో ఎర్రబడిన బుగ్గలతో తల్లి కొంగుచాటులో తలదాచుకుంటున్న ఆ ముస్లిం పిల్లవాడిని ప్రేమగా దగ్గరకు తీసుకున్నారు. కొట్టిన పిల్లలను పిలిపించారు. వారంతా రోజూ ఆడుకునేవారే.. కలిసిమెలిసి తిరిగేవారే..

అందుకే తమ స్నేహితుడు బాధ పడుతుంటే చూస్తూ ఊరుకోలేకపోయారు. 'టీచరు కొట్టమందనే కొట్టాం.. నువ్వంటే మాకు ఏం కోపం లేద'ంటూ స్నేహితుడిని అమాంతం దగ్గరకు తీసుకున్నారు పిల్లలు. అంతటితో ఆగలేదు, గట్టిగా కౌగిలించుకుని తమ ప్రేమను వ్యక్తపరిచారు. ఇది కదా పిల్లల మధ్య ఉండాల్సింది. పెద్దలు, ఉపాద్యాయులు నేర్పించాల్సింది!

బిడ్డలు తప్పు చేస్తే తల్లిదండ్రులు, విద్యార్థులు పొరబాటు చేస్తే ఉపాధ్యాయులు దండించడాన్ని ఎవరూ కాదనరు. కానీ రంగు, జాతి, కులం, మతం పేరుతో పేర్లు పెడుతూ దూషించడం క్షమించరాని నేరం. పైగా ఒకరిపై ఒకరికి విద్వేషం కలిగేలా చర్యలు తీసుకోవడం సహించరాని ఘోరం. ఈ విద్వేషం వారి పసి మనసుల్లో చెరగని ముద్ర వేస్తుంది. అది ఎంతటి అమానుషానికైనా దారి తీస్తుంది. ఇప్పుడు జరిగిన ఘటన తాలూకూ విద్వేషం పెద్దవాళ్ల మధ్య రగిలితే.. 30 ఏళ్ల క్రితం ఇదే ముజఫర్ నగర్‌లో జరిగిన మారణహోమం వారి కళ్ల ముందే ఉంది.

అటువంటి ఘోరాలు మళ్లీ అక్కడ పునరావృతం కాకుండా రైతు సంఘం నేతలు, సహృదయులు చూపిన చొరవను ఇప్పుడు అందరూ స్వాగతిస్తున్నారు.

అల్లం ఇలా నిల్వ చేసుకోండి

వంటగదిలో అల్లానికి ప్రత్యేక స్థానం ఉంది. అల్లంలో సహజ యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది ముఖ్యంగా జీర్ణక్రియను పెంచుతుంది. కడుపు నొప్పి నుంచి కూడా ఉపశమం ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా.. అధిక బరువును తగ్గిస్తుంది. బ్లడ్ షుగర్‌ను నియంత్రించడమే కాకుండా, కండరాల్లో నొప్పికి, జలుబు, దగ్గులకు ఉపశమనం కలిగిస్తుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్న అల్లాన్ని ఎక్కువ రోజులపాటు ఎలా నిల్వ చేసుకోవాలో చూద్దాం.

చాలా మంది అల్లాన్ని ఫ్రిడ్జలలో స్టోర్ చేస్తారు. అలా చేస్తే అల్లం త్వరగా ఎండిపోతుంది. ఫ్రిడ్జ్‌లోనే కాకుండా.. బయట కూడా అల్లాన్ని చక్కగా స్టోర్ చేసుకోవచ్చు.

ఫ్రిడ్జ్‌లో నిల్వ ఇలా :

గాలి చొరబడని ఓ జిప్ కవర్‌లో గానీ, కంటైనర్స్‌లో అయినా స్టోర్ చేసుకోవచ్చు. ఇలా చేస్తే అల్లం ఎండిపోదు.

- కట్ చేసిన అల్లం ముక్కలు నేరుగా ఫ్రిడ్జ్‌లో పెట్టకుండా గాలి చొరబడని డబ్బాలో పెట్టి, నిల్వ చేసుకోవచ్చు.

బయట నిల్వ ఇలా :

- అల్లంని టిష్యూ పేపర్ లేదా నార్మల్ పేపర్‌లో అయినా చుట్టి జిప్ లాక్ బ్యాగ్‌లో పెట్టుకోవచ్చు.
- అల్లాన్ని ఎండలో ఎక్కువగా ఉంచకుండా.. చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి.
- నిల్వ చేసేటప్పుడు అల్లం తడిగా ఉండకూడదు. బాగా ఆరిపోవాలి.
- అల్లం తొక్క తీసి, చిన్న ముక్కలుగా కట్ చేసి వెనిగర్, పంచదార నీరు కలిపిన మిశ్రమంలో ఉంచినా త్వరగా పాడవ్వదు.
- ఒక చిన్న మట్టిపాత్రలో ఇసుక వేసి, తేమగా చేసి, అందులో అల్లం నిల్వ చేస్తే ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది.

'బీమా'లోకి రిలయన్స్

- బ్లాక్‌రాక్స్‌తో కలిసి మ్యూచువల్ ఫండ్స్
- బోర్డులోకి వారసులు

ముంబయి : బీమా రంగంలోకి ప్రవేశించనున్నట్లు రిలయన్స్ కంపెనీ ప్రకటించింది. సోమవారం జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 46వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం)లో ఆ సంస్థ ఛైర్మన్ ముకేష్ అంబానీ ఈ విషయం తెలిపారు. ఆ గ్రూపు అనుబంధ సంస్థ జియో ఫైనాన్సియల్ సర్వీసెస్ (జెఎఫ్‌ఎస్) ద్వారా బీమా వ్యాపారాన్ని నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా బ్లాక్‌రాక్‌తో కలిసి మ్యూచువల్ ఫండ్స్ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు కూడా ఆయన తెలిపారు. జెఎఫ్‌ఎస్‌తో సాధారణ, జీవిత, ఆరోగ్య బీమా రంగ ఉత్పత్తుల్లోకి ప్రవేశిస్తున్నామని, చౌక ధరలో బీమా పథకాలను అందుబాటులోకి తేవడం తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం గ్లోబల్ ఇన్సూరెన్స్ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని చెప్పారు. జెఎఫ్‌ఎస్‌లో రిలయన్స్ రూ.1.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టిందన్నారు.

తప్పుకున్న నీతా అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డుకు నీతా అంబానీ రాజీనామా చేస్తున్నారని ముకేష్ అంబానీ తెలిపారు. నీతా వైదొలిగినప్పటికీ ఆమె అన్ని బోర్డు సమావేశాలకు శాశ్వత అహ్వానితురాలుగా ఉంటారన్నారు. తమ వారసులు ఈషా అంబానీ, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలను రిలయన్స్ బోర్డులోకి కొత్తగా తీసుకుంటున్నామని తెలిపారు. దీనికి కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారన్నారు. మరో ఐదేళ్ల బోర్డు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ముకేష్ కొనసాగనున్నారు. రిలయన్స్‌లో ప్రస్తుతం న్యూ ఎనర్జీ రంగాన్ని చిన్న కుమారుడు అనంత్ అంబానీ, టెలికం విభాగాన్ని ఆకాష్‌కు, రిటైల్ వ్యాపారాన్ని ఇషా అంబానీ చూస్తున్నారు.

19న జియో ఎయిర్ ఫైబర్

వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 19న జియో ఎయిర్ ఫైబర్ సేవలను ప్రారంభించనున్నట్లు ముకేష్ అంబానీ తెలిపారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రోజు 15వేల కనెక్షన్లు ఇవ్వగలమని, కానీ జియో ఎయిర్‌ఫైబర్ ద్వారా ఈ సంఖ్యను లక్షా 50 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో ప్రారంభించిన 5జి సేవలను ప్రస్తుతం దేశంలోని 96 శాతం పట్టణాల్లో అందుబాటులోకి తెచ్చామన్నారు.

డైరెక్టర్‌గా విజయ్ తనయుడు సినిమా ఖరారు

తమిళ హీరో దళపతి విజయ్‌కి ఇద్దరు పిల్లలు. అందులో జేసన్ సంజయ్ పెద్దకుమారుడు. ప్రస్తుతం అతడికి 23 ఏళ్లు. అయితే తండ్రిలానే హీరోగా ఎంట్రీ ఇస్తాడనీ, 'ఉప్పెన' తమిళ రీమేక్‌తో నటుడిగా మారతాడని ఊహాగానాలు వచ్చాయి. ఇప్పుడు వాటన్నింటికీ చెక్ పెడుతూ.. జేసన్ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు.

గతంలో 'వెట్టైకారన్' సినిమాలో విజయ్-జేసన్ కలిసి నటించారు. తమిళంలో లైకా ప్రొడక్షన్స్ జేసన్ సంజయ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తోంది. సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. విజయ్ హీరోగా నటించిన 'లియో' త్వరలో విడుదల కానుంది. దీని తర్వాత వెంకట్ ప్రభుతో ఓ సినిమా చేస్తారని సమాచారం. అనంతరం సినిమాలకు గుడ్‌బై చెప్పి రాజకీయాల్లోకి వెళ్తారనేది తమిళనాడులో చర్చ జరుగుతోంది.

జావెలిన్‌లో ఎదురులేని నీరజ్

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన తొలి భారత అథ్లెట్‌గా గుర్తింపు

హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అంచనాలకు తగ్గట్టుగానే రాణించాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో 25ఏళ్ల నీరజ్ ఈటెను 88.17మీటర్లు విసిరి స్వర్ణ పతకం సాధించాడు. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అందని ద్రాక్షగా ఉన్న స్వర్ణ పతకాన్ని భారత్‌కు ఖాయం చేసి నయా చరిత్ర సృష్టించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు దక్కిన ఏకైక పతకం నీరజ్ సాధించినదే. నీరజ్ సాధించిన ఏకైక స్వర్ణంతో భారత్ పతకాల పట్టికలో 18వ స్థానంలో నిలిచింది. ఈ విభాగంలోనే ఫైనల్‌కు చేరిన కిషోర్ కుమార్ జెనా(84.77మీ.) 5వ, డిపి మను(84.14మీ.) 6వ స్థానాల్లో తమ తమ స్థాయిలకు తగ్గ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. హర్యానాలోని పానిపట్ జిల్లా ఖంద్రా గ్రామానికి చెందిన నీరజ్ చోప్రా 17మంది ఉన్న ఉమ్మడి కుటుంబ సభ్యులు ఒకడు. చిన్న వయసులోనే 90కిలోల బరువున్న నీరజ్.. కేవలం బరువు తగ్గడం కోసం తండ్రి ఒత్తిడి మేరకు జాగింగ్‌కు ఉపక్రమించాడు. ఓ పర్యాయం అనుకోకుండా ఈటెను చేతబట్టి సుమారు 35 నుంచి 40మీటర్లు విసిరాడు. శిక్షణ పొందితే మరింత రాణించవచ్చని స్నేహితులు ప్రోత్సహించడంతో క్రమంగా ఈ క్రీడాంశంపై ఆసక్తితో పెంచుకొన్నాడు. శిక్షణా కాలంలోనే బరువునూ తగ్గించుకున్నాడు. 2013 ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్, 2015 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నా.. పతకాలు సాధించలేకపోయాడు. 2016లో జరిగిన దక్షిణ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకంతో అతని కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఏడాదే ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించాడు. ప్రపంచ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలవడమే కాదు.. జావెలిన్‌ను 86.48 మీటర్లు విసిరి తొలిసారి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

టోక్యో ఒలింపిక్స్ స్వర్ణంతో నయా చరిత్ర

టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఆ తర్వాత నీరజ్ స్టార్‌డమ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. గత ఏడాది జరిగిన డైమండ్‌లీగ్‌లో స్వర్ణం, అంతకుముందు ఏడాది ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం నెగ్గి ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చాడు. తాజాగా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో బంగారు పతకం గెలిచిన తొలి భారతీయుడిగా నీరజ్ రికార్డు పుటల్లోకెక్కాడు. అంతర్జాతీయ క్రీడల్లో ఏడు స్వర్ణాలు సాధించిన నీరజ్.. జావెలిన్ త్రో విభాగంలో కొత్త చరిత్రను సృష్టిస్తున్నాడు.

ప్రధాని శుభాకాంక్షలు..

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన నీరజ్ చోప్రాను ప్రధాని నరేంద్ర మోడీ ట్విటర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆ ట్వీట్‌లో 'ప్రతిభకు నువ్వే నిదర్శనం' అని పొగడ్తలతో ముంచెత్తారు. ఇక జావెలిన్ త్రో ప్రపంచ రికార్డు నెలకొల్పిన జెలెంజిక్(చెక్; 98.48మీ.) భవిష్యత్తులో నీకు తిరుగులేదనంటూ ట్వీట్ చేశాడు.

- స్పోర్ట్స్ డెస్క్



నీరజ్ సాధించిన పతకాలు..

2023 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్	: స్వర్ణం
2022 డైమండ్ లీగ్	: స్వర్ణం
2022 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్	: రజతం
2020 టోక్యో ఒలింపిక్స్	: స్వర్ణం
2018 ఆసియా గేమ్స్	: స్వర్ణం
2018 కామన్వెల్త్ గేమ్స్	: స్వర్ణం
2017 ఆసియా ఛాంపియన్‌షిప్	: స్వర్ణం
2016 దక్షిణ ఆసియా గేమ్స్	: స్వర్ణం

ఆంధ్రాలో ప్రతిభగల క్రికెటర్లు

- పదేళ్లలో ఎసిఎ దేశానికి రోల్‌మోడల్
- బిసిసిఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ
- విశాఖలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 70వ వార్షికోత్సవ పైలాన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పిఎం.పాలెం (విశాఖపట్నం)

వచ్చే పదేళ్లలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) దేశానికే రోల్ మోడల్ అవుతుందని బిసిసిఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ అన్నారు. ఎసిఎ ప్లాటినం జూబ్లీ వేడుకలు విశాఖలోని డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఎసిఎ 70వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బిన్నీ మాట్లాడుతూ.. ముంబై, ఢిల్లీ అసోసియేషన్లకు దీటుగా ఎసిఎ రానున్న కాలంలో నిలువనుందన్నారు. 70 ఏళ్లలో ఎసిఎ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఆంధ్రాలో ప్రతిభగల క్రికెటర్లు ఎంతో మంది ఉన్నారని, భవిష్యత్తులో మరింత మంది దేశ క్రికెటర్లుగా తయారయ్యే అవకాశాలు ఇక్కడ మెండుగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్ చంద్రారెడ్డి, ఎస్ఆర్.గోపీనాథ్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, మైదానాలను అధునాతనంగా తీర్చిదిద్దడం ఎంతో సంతోషం కలిగిస్తోందని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ.. ఎలాంటి ఒత్తిళ్లకూ గురికాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఎసిఎ అవకాశం కల్పిస్తూ ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించిందని తెలిపారు. 1983 క్రికెట్ వరల్డ్ కప్ విజేత జట్టు సభ్యుడు, మాజీ ఇండియన్ క్రికెటర్ మదన్ లాల్ మాట్లాడుతూ.. మహిళా క్రికెట్ అభివృద్ధికి ఎసిఎ విశేష కృషి చేస్తోందన్నారు. ఎస్ఆర్.గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. అందరి సలహాలూ, సూచనలూ తీసుకుని మరింత ముందుకు వెళ్తామన్నారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ద్వారా ప్రతిభ కలిగిన క్రికెటర్లను గుర్తించడం అభినందనీయమన్నారు. ఎసిఎ ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 600 మంది క్రికెటర్లను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎల్ ఛైర్మన్ మంచో ఫెర్రర్, ఎసిఎ జాయింట్ సెక్రటరీ రాకేష్, ట్రెజరర్ చలం పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ఎసిఎ ప్లాటినం జూబ్లీ వేడుకలను ప్రారంభిస్తున్న రోజర్ బిన్నీ

ఒలింపిక్స్‌కు పారుల్ అర్హత

ముగిసిన ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు

బుడాపెస్ట్(హంగేరి): ఛాంపియన్‌షిప్-2023లో మహిళల 3వేల మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో భారత మహిళా అథ్లెట్ పారుల్ చౌదరి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో పారుల్ 9నిమిషాల 15.31 సెకన్లలో గమ్యానికి చేరి 11వ స్థానంలో నిలిచింది. దీంతో 2024 పారిస్ ఒలింపిక్స్ అర్హత మార్క్‌ను చేరుకోవడంతో పాటు జాతీయ రికార్డును నెలకొల్పింది. బుధవారం జరిగిన హీట్స్‌లో ఐదోస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన పారుల్.. ఫైనల్లో 2,900మీటర్ల స్ప్రింట్ వరకు 13వ స్థానంలో ఉన్నా.. చివరి వంద మీటర్ల స్ప్రింట్‌లో రెండు స్థానాలను మెరుగుపరుచుకొని 11వ స్థానంలో నిలిచింది. ఇక పురుషుల 400 మీటర్ల రిలే ఫైనల్లో అనస్ యాహియా, అమోజ్ జేకబ్, అజ్మల్, రాజేశ్ రమేశ్‌లతో కూడిన భారత బృందం (2ని. 59.5సెకన్లు) ఐదో స్థానాన్ని నిలిచి కొత్త ఆసియా రికార్డును నెలకొల్పింది. ఆగస్టు 19న ప్రారంభమైన ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం(27న) జరిగిన పోటీలతో ముగిసాయి.

2023 ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల ప్రదర్శన..

జావెలిన్ త్రో: నీరజ్ చోప్రా(స్వర్ణం), కిషోర్ జెనా(84.77మీ.) 5వ, డిపి మను(84.14మీ.) 6వ స్థానం. 4×400మీ. పురుషుల జట్టు 5 వ; అవినాశ్ సేబల్ (3వే.మీ. స్టీపుల్‌ఛేజ్) 7వ, పారుల్ చౌదరి 11వ స్థానం (9ని.51.31సెకన్లతో జాతీయ రికార్డు నమోదు); క్రిషన్ కుమార్(800మీ) 7వ, అజయ్‌కుమార్ (1500మీ) 13వ, సంతోష్ కుమార్(400మీ.హర్డిల్స్) 7వ స్థానంలో నిలిచారు.

ఇక సర్వేష్ (హైజంప్), మురళీ శ్రీశంకర్, షైలీ సింగ్(లాంగ్‌జంప్) ప్రవీణ్ చిత్రవేల్, అబ్దుల్లా అబుబకర్, ఎల్డోజ్ పాల్(ట్రిపుల్‌జంప్), రామ్ బాబూ(35కి.మీ. రేస్‌వాక్), ఆకాశ్, వికాస్, బిస్త్(20కి.మీ. రేస్‌వాక్), జ్యోతి యర్రాజి (100మీ. హర్డిల్స్). జాస్విన్ 11వ స్థానాల్లో నిలిచి ఫైనల్‌కు చేరలేకపోయారు.

రెండోరౌండ్‌కు అజరెంక, ముఛోవా

యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

అజరెంక

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మహిళల సింగిల్స్ రెండోరౌండ్‌కు చెక్ రిపబ్లిక్‌కు చెందిన 10వ సీడ్ ముఛోవా, రష్యాకు చెందిన 18వ సీడ్ అజరెంకా ప్రవేశించారు. సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీల్లో ముఛోవా 6-4, 6-0తో ఆస్ట్రేలియాకు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి సండర్స్‌పై, అజరెంక 6-1, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన ఫెర్రోపై వరుససెట్ల లో నెగ్గి శుభారంభం చేశారు. ఇక పురుషుల డబుల్స్‌లో భారత్‌కు చెందిన యుకీ బాంబ్రీ బ్రెజిల్‌కు చెందిన మార్సిలోతో కలిసి బరిలోకి దిగుతున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68